18 పేజీలు సంపుటి 6 సంచిక 1 అనన్య ప్రచారంగల సినీ పక్షపత్రిక 15-6-77 1 రూపాయి


కాగడా

విజయలలిత అరెస్టు: తెరవెనుక కథ

షోలే విడుదల: సెన్సారైన తీరుతెన్నులు

పన్నెండుగదుల బంగళా: శుక్లా సుఖాలు

అనార్కలి: రామారావుతో పరకాయప్రవేశం



• తెలుగు వాళ్ళకి జ్ఞాన లెఫ్ట్ అండ్ రైట్

మహా పతివ్రతలు

ఈ మధ్య ఒక పత్రికలో ఒక వర్ధమాన తార తాను నిర్మాత అడిగితేనే "యిష్టం లేద"నిచెప్పేశాననీ ఆకారణంగా ఆ వేషం కూడా పోగొట్టుకున్నాననీ మహా పతివ్రత కబుర్లు చెప్పింది. ఆ నీతి కబుర్లను గురించి మిమ్మల్ని ప్రశ్నిస్తే మీరూ ఆ తారను గురించి బాగా సమర్ధించారు "ఉత్తమురాలు" అన్నట్టుగా. ఆ తార యిటీవల యిక్కడ ఒక ఇన్‌స్టిట్యూట్‌లో నృత్యప్రదర్శనలు యిచ్చింది. అవి నృత్య ప్రదర్శనలు కావు. తప్పతాగి వేసిన గంతులూ చిందులూ. ప్రేక్షకులు అసహ్యించుకున్నారు. అల్లరి చేశారు. ఆరోజు రాత్రి నుంచి మర్నాటి రాత్రి దాకా ఆమెను ఆపి క్యూ సిస్టంలో వాడుకున్నారు యిక్కడ ఎందరో రసికులు. బంగారం కొట్లవాళ్ళూ బట్టలషాపులవాళ్ళూ కడకు రేటు పెంచేసారుకూడా రద్దీని బట్టి!

ఇలాటి తారలు పత్రికల్లో చెప్పే నీతి కబుర్లు చదువుతుంటే, అమాయకంగా ప్రచురిస్తున్న ఎడిటర్లను తల్చుకుంటే నవ్వొస్తుంది. మొత్తం మీద మీరన్నట్టు యిటీవల యీ తారలవల్ల పరిశ్రమ పరువు పూర్తిగా చెడిపోయింది.

ఎ. దుర్గారావు గాంధీనగర్
విజయవాడ

* * *

ఉత్తుత్తి వాగ్దానాలు

ఎమర్జన్సీ రోజుల్లో అజ్ఞాతంలోవున్న దేశ సేవకులకు మీరు యిచ్చిన కనీస సహకారానికీ అభిమానానికీ నా హృదయపూర్వక ధన్యవాదములు....పోతే తెలుగు సినిమా పరిశ్రమను గురించి మీ కంటె మాకే బాగా తెలుసు. జనతాకు సాయం చెయ్యాలన్నదే పరిశ్రమలో ఎవరికైనా వుండివుంటే కాకితో కబురంపితే వచ్చివుండేవాళ్ళు. ఎమర్జన్సీ సడలించబడ్డాక ఎన్నికల రోజుల్లోకూడా ఒక్కరూ నిర్భయంగా బయట పడలేదు మీరు వాళ్ళని సమర్ధించడం మిసహా! ఈ పిరికి వాళ్ళు ఏనాడూ వీధిలోకి రాలేదు — సరిగదా ఎప్పుడూ అధికారంలో వున్నవాళ్ళకే ఒంగి ఒంగి దండాలు పెట్టారు. ఒకసారి చలంగార్ని ఆర్ ఎస్. ఎస్. ను గురించి అడిగితే "అది ఎక్కడ దొరుకుతుంది?" అన్నారు తన జవాబుకు తనే గర్వపడుతూ! 73 లో మేము 'విశ్వ హిందూ పరిషత్' తరపున ప్రతిజిల్లాలోనూ ఉచిత వైద్యశాలలు నిర్మింప దల్చి ఎన్.టి.ఆర్,ప్రభాకర రెడ్డి, మాదిరెడ్డి సులోచనగార్లను పిల్చాము. వీరు ప్రేక్షకుల చప్పట్లకోసం విరాళాలు ప్రకటించారు. మేము అడగకుండానే పెద్దమొత్తాలు "ఎనౌన్స్"చేశారు! తర్వాత అడిగితే "చూస్తాం" అన్నారు. ఇప్పటికీ ఆ "చూస్తాం" అలాగే వుంది!!



ఈమె పేరు జయరేఖ. యీ మాత్రం నడుమూ పొట్టా ఎత్తులూ వెడల్పులూ దబ్బకాయల్లాటి బుగ్గలూ వుంటే తప్ప లాభంలేదీరోజుల్లో! అతడి పేరు విజయకుమార్. విజయకుమార్‌కే కాదు యీనాటి సగటు మగాడికి మంచానికి సరిపోయేంత పిల్లుంటేగాని చాలడంలేదు సంతృప్తికి. పాలమర్రి సోమేశ్వర ప్రొడక్షన్స్ వారి "మంచికి స్థానంలేదు"లో సెక్సుకెంత స్థానముందో తేల్తోంది యీ దృశ్యంతో!

ఉత్తరాలు

ఇది సర్వసహజంగా సినిమా వారి మనస్తత్వం. మీరు వార్ని సమర్ధించినప్పుడూ "ముందుకొస్తా"రన్నప్పుడే కలిగింది మాకు బాధ. ఈ సినిమా వారు వీరి సాటి నటి స్నేహలతా రెడ్డికి జరిగిన దానికి ఏమీ చేయలేకపోయారు. ఒక్కరు కూడా నోరు మెదపలేదు వీరా జనతాకు సపోర్టు మీ పిచ్చిగాని!

యర్రమిల్లి భాస్కర్ -నల్గొండ

* * *

పాళీచిట్లిందా?

నిప్పు రవ్వలులో "నిప్పు" వుందా? ఎందుకా "కిచకిచలు?" ఏముందందులో? ధైర్యంవుంటే (సంజయ్ వ్యవహారంలో) సుద్దో ప్రదో పేల్చిపారెయ్యండి, వర్ణనలు అనవసరం. మీరు అనుకునే సస్పెన్సు మాకు సస్పెన్సు కాదు!....పోతే మీరు చెప్పే సెక్సు రాతల్లోనే వుంటోందిగాని బొమ్మల్లో వుండడంలేదు. శర్మగారూ! భయంలేని మనిషని మీకు పెద్ద పేరుంది. ఎవరి కార్లలో తిరుగుతారో వాళ్ళనే నిక్కచ్చిగా విమర్శించగల కలం మీది ప్రస్తుతం కలం పాళీ పదును తగ్గింది. చిట్లింది. వెంటనే మార్చండి. ఆపండి ఫెర్నాండేస్ గొడవ! పాపం జె. పి. ని రెస్టు తీసుకోనివ్వండి.

జి. హరకుమార్ -గుంటూరు

* * *

అంతా కన్‌ఫ్యూజనే !

1-6-77 సంచికను చూచాను. దానిలో శ్రీ శివప్రసాద్‌గారి లేఖ చదివాను. వారు ఆ ఉత్తరంలో పరిషత్ కార్యకర్తలంతా ఏదో ఒక రాజకీయ పక్షపు కార్యకర్తలు కానక్కరలేదు అని వ్రాశారు. ఇక్కడ "కాగడా" ద్వారా కొన్ని విషయాలు డాక్టర్ ప్రసాద్ గార్కి గుర్తుచేయ దల్చాను. ప్రతి ఎన్నికలలోనూ పరిషత్ కార్యకర్తలు "ఒకపార్టీ" ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇది నగ్న సత్యం. అంతేగాక మొన్న లోక్‌సభ ఎన్నికలలో ఒంగోలు నుండి జనతా అభ్యర్థిగా, పరిషత్ కార్యకర్త అయిన శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు పోటీ చేశారు. అంతేగాక ఒక ప్రముఖ పరిషత్ కార్యకర్తకు జనతాపార్టీ కేంద్ర వర్కింగ్ కమిటీలో సభ్యత్వం వచ్చింది. మరి పై ఇద్దరూ ముందుగా పరిషత్‌కు రాజీనామా యిస్తేనేగదా డాక్టర్‌గారు వ్రాసినట్టు పరిషత్ కార్యకర్తలు ఏదో ఒక రాజకీయ పక్షపు కార్యకర్తలు కారు అని మనం అనుకొనటానికి? ఈ విషయం డాక్టరుగారు గాని, శ్రీ పిరాట్లగారు గాని స్పష్టం చేయాలి. అయితే "పరిషత్ కార్యకర్తలకు కూడా రాజకీయ స్వేచ్ఛ కలదు" అనేదే వారి జవాబు అయితే అసలు నా ప్రశ్నేలేదు. మరి "పరిషత్‌కూ ఏ రాజకీయ పార్టీకి సంబంధంలేదు" అని వారు చెబుతున్నారు! కనుక ఈ విషయం పై వారి వివరణ వ్రాస్తే బాగుంటుంది.

దశరధ్-నందిగామ

ఈ నాటి యీబంధం ఏనాటిదో

ఈ నాటి యీ బంధం ఏనాటిదో స్క్రీన్‌ప్లే బాగాలేదు. ఫస్ట్ హాఫ్.... ఓవర్ కామెడీ. జయలక్ష్మి కృష్ణను కవ్విస్తూ పాడిన పాట బాగుండలేదు.

(తరువాయి 3వ పేజీలో)

బంగారు కొట్లువాళ్ళూ బట్టలషాపులవాళ్ళూ 'పతివ్రతల' రేట్లు పెంచేస్తున్నారు:సినిమావారా సహకారమిచ్చేది ?అయ్యోరామ : శివప్రసాద్ గారి లేఖ పెద్దకన్‌ఫ్యూజన్:

ముఖచిత్రాలు : ప్రఫుల్లా మూవీస్ వారి భలే అల్లుడులో అపర్ణ: పద్మప్రియ

అవీ యివీ

ఆంధ్రదేశంలో హోరున తుఫాను! మర్నాడు మద్రాసులో "నిప్పులాటినేరం" శతదినోత్సవం. ఆంధ్ర దేశం నుంచి తుఫాన్‌లో నానా అవస్థలూ పడి మద్రాసు లోని ఉత్సవానికి చేరుకున్నాడు ఆంధ్ర నాయకుడు. వచ్చిన పని వేరు. కాని పరిశ్రమ మీద తనకెంత ప్రేముందో ఒలక బోశాడు పుష్కలంగా!

ఆంధ్ర దేశపు అదినేతల్లో వ్యక్తిగతంగా అంతగా వ్యసన పరుల్లేరెవరూ. అది నిజం. రాగా పోగా పదవులు పదిలంగా నిలుపు కోవాలంటే కొందరి కోసం కొందరు కొందరు కొన్ని కొన్ని పక్క దార్లు తొక్కక తప్పదు. తప్పలేదు.

'ఆంధ్రదేశం నెహ్రూగారి సేవలో తరించింది' ఒకనాడు. తర్వాత 'ఇందిరా గాంధీ సేవలో తరించింది'. ఆమె కుమారుడు అర్థాంతరంగా అర్థరాత్రి నాయకుడై కూర్చుంటే "ఆయన పాదసేవలో" తరించటానికి ఉద్యమించారు కొందరు! మరి కొందరు తమ వయస్సునూ వ్యక్తిత్వాన్నీ దేశం పరువు ప్రతిష్టల్నీ తాకట్టు పెట్టేసి చెప్పులు కూడా మోశారు!

ఇంత "భక్తి" పెరిగిపోయిన యిద్దరు ముగ్గురు నాయకులు అతగాడికి మరికొన్ని అవసరమైన ఏర్పాట్లను కూడా చూడక తప్పలేదు. బన్సీలాల్ దేశానికి ఎలా మొనగాడై పోయినదీ మగాడై కూర్చున్నదీ యీనాయకులు ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా కళ్ళారా చూసి వచ్చారు. శుక్లాకు సిప్పీ ఏర్పాటు చేసిన పన్నెండు గదుల లగ్జరీ బంగళా కథలు వీళ్ళకు తెలిసినవే. సంజయ్‌గాంధీ భార్య మేనక నిర్వహించే "సూర్య" పత్రికలో వ్యభిచారాన్ని చట్టసమ్మతం చెయ్యాలన్న రచనల్నీ వ్యభిచారానికి లైసెన్సు లివ్వాలన్న రచనల్నీ పీక్కు బాగాచదివి "అర్థం" చేసుకున్నవాళ్ళే. మనం వ్యభిచారం చేస్తే తప్పుగాని

ఉత్తరాలు

(2వ పేజీ తరువాయి)

పక్చరై జేషమా బాగుండలేదు. జయలక్ష్మికి అసలు డాన్సు వచ్చునో రాదో అని పించింది! రాజమార్తాండకు బదులు రాజమామిడి తాండ్ర వంటి సంభాషణలు ఎబ్బెట్టుగా వున్నాయి. జయలక్ష్మి రిక్షా తొక్కడంలో థ్రిల్‌లేదు. అల్లురామలింగయ్య కత్తినూరడం నిమ్మకాయలతో స్నానం చేయించడం బోరు. విశ్రాంతికి ముందు కృష్ణకూజయప్రదకూమధ్యమరో పదినిమిషాల పాటు కథ నడిస్తే బాగుండేది. ఇద్దరూ బాగా చేశారు. కృష్ణను విమర్శించడానికి అవకాశంలేదు.... ఏవరేజ్ సినిమా...విశ్రాంతికి ముందు బోరు... తర్వాత బాగుంది. దర్శకుడుగా దాస్ అభినందనీయుడు.

జి. వి. రమణరావు- సెక్రటరి
(నటశేఖర కృష్ణఫాన్స్)
విజయవాడ-2

మరొక మహా నాయకుడు చేస్తానంటే అందుకోసం ఏర్పాటేగదా మనం చేసేది? మన తప్పే ముంటుందప్పుడు? అన్నాట్ట ఒక మహానాయకుడు ఒక ఛోటానాయకుడితో. 'ఆ! చేద్దామనుకుంటే మాత్రం మనకి చేసి చచ్చేంత ఓపికెక్కడేడిచింది వయస్సులో?' అన్నాట్ట యింకో నాయకుడు!

'కుర్రాడూ! కుర్రతనమూ! ఏకాలంలో తీరే సరదాలు ఆకాలంలో తీర్చుకుంటాడు. తప్పేముందందులో?' —చోటానాయకుడి సర్టిఫికెట్!!

కాగా ఒక నాయకుడు బయలు దేరి చక్కావచ్చేశాడు అర్జంటుగా మద్రాసుకు. కుర్రాడికి కావలసిన కుర్రపిల్లలు మద్రాసులో మాత్రమే దొరుకుతారని కాదు ఆయన గారి ఉద్దేశం. 'అతగాడు బొంబాయిలోనూ ఢిల్లీలోనూ పెద్ద పెద్ద తారలకు అలవాటు పడ్డాడు. ఇక్కడ మనం మామూలు పిల్లల్ని పంపిస్తే ఏం బాగుంటుంది గదిలోకి?' అనిపించిందట. సంజయ్‌ని కాస్త బాగా చనువున్న వాడొకడడిగితే 'దక్షిణాది మంచి డాన్సర్లకు ప్రసిద్ధి' అన్నాడట. కనుక డాన్సర్ కమ్ స్టార్ అయితే సంపూర్ణ సంతృప్తి లభిస్తుందతగానికి! ఇది ఒక ఆలోచన! ఏదో ఒక రూపంగా ఆయన 'పాదసేవ' చేసుకుంటే 'తరించేమార్గాలు' తప్పకుండా వుంటాయి అన్నది ఒక ధీమా!! అందునా సంజయ్ సామాన్యుడు కాడు, ఎమర్జన్సీ పేరుతో తల్లినే పదవిలో నిలుప గలిగిన మొనగాడు. అతడు తల్చుకుంటే, ఒక్క చూపు కోపంగా చూస్తే, మంచి మామిడి మాడి కూర్చుంటుంది నల్లగా. ఒక్క మంచి చూపు చూశాడా వెనక బడ్డవాళ్ళ నాయకత్వాలు అఖిల భారతం లెవెల్లో తమిళనాడుఎక్స్‌ప్రెస్ స్పీడుతో ముందుకు దూసుకు పోతాయి. కాగా ఏది చేసినా తప్పులేదతగాని సంతృప్తికోసం!

మద్రాసుకొచ్చిన మహా నాయకుడి ఉద్దేశం ఆయన చెప్పకుండానే వాసన పట్టేశారు ఆరి తేరిన ఒకరిద్దరు డాఫర్లు. వచ్చిన పని నోటిమాటతో గాకుండా సంజ్ఞల్లోనే స్పష్టం చేసి కూర్చున్నాడు నాయకుడు. ఆనాయకుడు ఉత్సవంలో పాల్గొన్నాడు. పరిశ్రమ మీద ప్రేమ ఒలకబోశాడు. రాత్రి ఆయనగారికి అతి కొద్ది మందితో ఒక పార్టీ, పార్టీ తర్వాత మరో ముగ్గురితో కలిపి ఒక డిన్నరు. డిన్నరు తర్వాత ఆముగ్గురూ పోతూ పోతూ ఓ ఛోటా తారను ఉపచర్యల కోసం లోపలకు పంపి నమస్కారం చేసి చక్కా పోయారు.

మర్నాడు యివ్వవలసిన వాళ్ళకియివ్వవలసిన ఆర్డర్లు జారీ చేసేసి "సరదాగా" మరో రోజుండి చక్కా పోయాడాయన, పోతూ పోతూ పక్కా ఏర్పాట్లు జరిగాయన్న ధీమాతో!

రాజులు తల్చుకుంటే రత్నాలకు కొదువ ఏముంటుంది? నాయకులు తల్చుకుంటే నవ నవలు చిందే నర్తకీమణులకు కొరత ఏముంటుంది?



నువ్వే నాకు సర్వం నిన్నేనమ్ముకున్నాను నువ్వు లేకపోతే నేను లేను అన్న నమ్మకానికీ ప్రేమకూ నిదర్శనంగా ఆడది మగవాడి గుండెలమీద చెయ్యేసి కులుకుతుంది. అన్నపూర్ణావారి ప్రేమ లేఖలులో సరిగ్గా యిలాటి సీనే కట్ చేసిపారేసారు సెన్సారు వాళ్ళు. ఆసీనుకీ యీసీనుకీ తేడా అల్లా ఆసీనులో హీరో చొక్కాకి గుండీలు పెట్టుకోలేదు. ఈ సీను ప్రపూర్ణావారి 'భలే అల్లుడు' లోనిది. సెన్సారు బోర్డు 'ఆడమెంబర్లు' భరించలేక పోతున్నారీమధ్య యిలాటి సీన్లు చూసి! జబ్బలూ నునుపులూ ఒంపులూ మాత్రమే భరిస్తారేమో!

"ఎన్నో చేశావ్ నీ జీవితంలో : ఏంలాభం : చెయ్ యీ పని చెయ్ : కాదంటావా — పోతావు మీసా కింద : అతగాడికి నిన్ను గురించి చెప్పారు : నువ్వే కావాలంటున్నాడు : ఆలోచించుకో...."

అయితే అర్జంటుగా వెళ్ళి హటాత్తుగా ఆడపిల్లల్ని షేక్ చేయడం ఎలా?-ఇది ఒక పెద్ద ప్రశ్న అయింది రామ్‌కి! ధైర్యం అతడి జీవితం. చొరవ అతడి నైజం. కనుకనే అతడికప్ప జెప్పాడు నాయకుడు యీడ్యూటీని. నాయకులకు కావలసింది తను చేసిపెడితే తనకు కావలసింది నాయకులు చేసి పెడతారు! తనో పెద్ద నాయకుడుగా ఫీలయాడు రామ్! సంజయ్‌తో తనకు ఏర్పడనున్న అతి సామీప్యాన్ని ఊహించుకుని మురిసి పోయాడు!

* * *

"నేనెప్పుడూ చెయ్యలేదలాటి పాడు పని! ఛీ! ఛీ! అడగడానికింత ధైర్యం ఎక్కణ్ణుంచి వచ్చింది మీకు?" అరిచింది జయ బుగ్గల్లో కాస్త కోపాన్ని తెచ్చి పెట్టుకుని.

"నాకూ సిగ్గుంది. నేనూ మగవాణ్ణే. కాని చెప్పింది విను. అతగాడు సామాన్యుడు కాడు. తల్చుకుంటే మసి చేసెయ్యగల దెవర్నయినా. మధ్యలో నేను నిమిత్త మాత్రుణ్ణి. తెలుగు తారల్లో అందగత్తె లెవరన్న ప్రశ్న వేశాడతడు. చెప్పారు పదిమందీ నువ్వేనని. తెమ్మన్నాడు పెద్దల్ని. పెద్దలు నాకు చెప్పారీ పని! వస్తావో రావో బాగా ఆలోచించుకో! నాకు పోయింది లేదు. అల్లరి చెయ్యకు. ఆందోళన పడకు. కాదంటే కెరియర్ సర్వనాశనం ఖాయం" —చిన్న చిన్న పిడుగుల్లా వెలువడుతున్నాయి అతడి నోటంట మాటలు.

సుధలు చిందే ముఖంలో చిమ్మచీకటి ఆవరించింది. ఏమిటతగాడి ధైర్యం అనుకుంది. పైకి అనలేక పోయింది. తలుపులు వేసి వున్నాయి గనుక అతడి దురుసు మాటలు మరెవరికీ వినబడలేదు. కాస్త తమాయించుకుంది. కాళ్ళల్లో చేతులు దూర్చుకుని కిందకి చూడ్డం మొదలు పెట్టింది.

"బాగా ఆలోచించుకో. నీ శ్రేయోభిలాషిని. అవకాశం అన్ని వేళలా రాదు. ఆ రోజుల్లో ఔరంగజేబును అడ్డం పెట్టుకుని రోషనార పరిపాలించి పారేసింది దేశాన్ని. యీనాడు నువ్వు ఔనంటే భారత దేశానికే ఎదురులేని సామ్రాజ్ఞివై కూర్చుంటావు. అంతటి మొనగాడు

(తరువాయి 4వ పేజీలో)

ఎడిటోరియల్

ఏంచూసి భయం వేసిందట ఆడమెంబర్లకి?

సెన్సారు పోలసీ ఏమిటి? ఏం చెబుతుంది జనతా!!

జనతా ప్రభుత్వపు సెన్సారు పోలసీ యేమిటో యిదమిద్ధంగా వెల్లడి కాలేదింతవరకూ. కాంగ్రెస్ వాళ్ళు నిషేధించిన కొన్ని చిత్రాల విడుదలకు మాత్రం అనుమతించారు. భారత దేశంలో తయారయే కొన్ని చిత్రాల షూటింగులు కొంత వరకూ విదేశాలలో చేసుకోవచ్చునని సెలవిచ్చారు. హీరోలమీద పడి హీరోయిన్లు జరిపే ఉపరతి భంగిమల్ని నిశ్చింతగా ఒదిలిపెట్టి మద్రాసు సెన్సారు వాళ్ళు నీటైన చిత్రాల్ని నిర్మించే అన్నపూర్ణా వంటి సంస్థలమీద చూపిస్తున్నారు వాళ్ళ ప్రతిభను! వాదించి వాగ్వాదాలు పెంచుకుని నిర్మాతలు సాధించుకో గలిగిందేమీ లేక పోగా అనవసర కాలయాపనలవల్ల విడుదలలు నిలిచి పోతాయి. ఈ భయం కారణంగా కొందరు నిర్మాతలు 'యిదేమిట'ని అడగలేక పోతున్నారు ఆఫీసర్లను. శుక్లాల రోజుల్లో ఎన్నో నీతికబుర్లూ సభ్యత సాంప్రదాయం క్రమశిక్షణల మీద లెక్చర్లూ విన్నాం. వెంట వెంటనే వచ్చేసేవి సిగ్గుభిడియాలు లేకుండా షోలే వంటి చిత్రాలు! సెక్సూ రేపూ రక్తపాతం తప్పితే సభ్యత సంస్కృతి ఏం కనిపించిందో మరి వాళ్ళకి అలాటి చిత్రాల్లో! ఆ యా చిత్రాల్లో హీరోగా నటించిన అమితాబ్ బచ్చన్ సంజయ్‌కి సన్నిహితుడు కావడం, సిప్పీల కార్లో శుక్లా వంటి సరసులకు తారల్ని సప్లయ్ చెయ్యడం మాత్రమే సభ్యత క్రమశిక్షణ అయి కూర్చున్నాయి ఆరోజుల్లో! పన్నెండు గదుల లగ్జరీ బంగళా, ఆ బంగళాకు సరసులైన దేశాధినేతల రాకపోకలు, సిప్పీ కార్లలో మదవతులతోబాటు మందు సప్లయ్ ఎన్నో ఉపకరించాయి షోలే వంటి చిత్రాల విడుదలకు ఆరోజుల్లో. ఇదంతా ఆరోజుల్లో దేశంలో ఏర్పడ్డ క్రమశిక్షణ సినిమాల్లో తాండవించిన సభ్యత!

జనతా అధికారంలోకి వచ్చిందే కాని తమ కాళ్ళమీద తాము సవ్యంగా నిలబడాలంటే అస్సెంబ్లీ ఎన్నికలు అర్జంటు అయి కూర్చున్నాయి. దేశాధినేతలంతా గొంతులు చించుకుంటున్నారు ఓట్లకోసం. జనంలో పూర్వపు ఉత్సాహం సమూలంగా చచ్చిపోయినా ధరలు మాత్రం పెరిగిపోయాయి. పట్వారీల కారణంగా అవినీతి మరింతగా గంతులేస్తోంది. ఎక్కడ చూసినా ఆకలి బాధలు రగులుతున్నాయి. కడుపుమంటతో - యీసారి ఓటు ఎవరికి వెయ్యాలన్నది తోచక ఎవడికి వేసినా ఒకటే అన్న భావం పెరిగి పోయింది ప్రజల్లో. ఎందుకీ నిస్పృహ ఆవరించిందింతగా? ప్రస్తుతం జనతా పట్టించుకోలేదు యీ ప్రశ్నను. సమాధానం చెప్పడానికి టైమ్ లేదు దానికి!

సినిమాల్లో సభ్యత సంస్కృతి సాంప్రదాయం కనిపించాలి. అసభ్యతకూ అవినీతికీ ఆలవాలమైన చిత్రాలన్నీ ముందు విడుదలై పోతూ వుంటాయి! సభ్యతకోసం సాంప్రదాయం కోసం ఏడిచే నిర్మాతల మీద సెన్సారు వాళ్ళు ఒక దెబ్బ కొడితే ప్రజలు మాడు పగిలే మరోదెబ్బకొడతారు. సభ్యతసంస్కృతిఅన్నవి మర్డర్ కావడానికి కారకులెవరో వాళ్ళే సదా గొంతులు చించుకుంటూ వుంటారు అవి మన ప్రగతికీ మన వైభవానికీ ముఖ్యాలని!

తాగడం అసభ్యత. ఆడపిల్ల బట్టలు విప్పి ఒళ్ళు బయటపారెయ్యడం అసభ్యత. రక్తపాతమూ రేప్ ఘట్టాలూ అసభ్యత. కాని అవన్నీ సినిమాల్లో వుంటూనే వున్నాయి. కులం కాని కులానికి చెందిన ఓపిల్ల తను నమ్మిన వాణ్ని లాలనగా బుజ్జగిస్తూ, అతడి గుండెల మీద చెయ్యి వేసి రాస్తూ నిండుచీరలో చక్కటి పైటలో "మనపెళ్ళెప్పుడు" అనిఅడగడం ఆక్రోసించడం తప్పు! ఇంతకు మించిన "అసభ్యత" ఏదీ కనబడలేదు అన్నపూర్ణావారి ప్రేమలేఖలు చిత్రంలోని ఒక ఘట్టంలో సెన్సారువారికి! కాగా 'కట్' చెయ్యమన్నారు ఆ భాగాన్ని! ఎందుకో అర్థంకాదు మనకు! పైగా సెన్సారు ఆఫీసరు చెప్పారట "ఆడ మెంబర్లు సుతారామూ ఒప్పుకోవడంలేదు ఆ ఘట్టాన్ని అని! ఎవరా ఆడమెంబర్లు? పెళ్ళికావాలనుకున్న పిల్ల నిండు దుస్తుల్లో ఒక రకం ఆవేదనతో ప్రియుడి సరసకు చేరి మన పెళ్ళెప్పుడు అని అడగడం తప్పనుకున్నారా ఆ ఆడ మెంబర్లు? లేక ఆ ప్రియుడి గుండెల మీద సుతారంగా చెయ్యేసి రాస్తూ సమాధానం రాబట్టుకుందుకు ప్రయత్నించడం తప్పనుకున్నారా ఆ ఆడమెంబర్లు?! అదే ఘట్టం తమ నిజ జీవితాల్లో తటస్థపడివుంటే ఏం చేసేవారట! ఎలా చేసేవారట!—దూరంగా నిలబడి అడుగుతారా మన పెళ్ళెప్పుడని!! ఆ హీరో (అనంతనాగ్) గుండెలమీద ఏపుగా ఎదిగిన బొచ్చు చూసి భయపడి వుంటారా యీ ఆడమెంబర్లు?! అర్థంవుండాలి యిలాటి సందర్భాల్లో చెప్పే సమాధానాలకి! మేమేం చేస్తే అది సెన్సారు, మా నుంచి తప్పించుకోలేరెంతవాళ్ళైనా, అన్న హజం మూర్తిభవించిన వాళ్ళయితే యీ ఆడమెంబర్లు కొన్ని చిత్రాల్లో ఉపరతుల్నీ ఆడపిల్లల తొడల మధ్యభాగాల్నీ ఎందుకు చూసి చూడనట్టు వూరుకుంటున్నట్టు?!

సెన్సారు వాళ్ళకి ఒక యిదమిద్ధమైన పోలసీ వుండాలి. అది అన్ని చిత్రాల మీదా ఒకే విధంగా అమలు జరగాలి. అంతేగాని ఒక చిత్రంలోని పచ్చి బూతును విశృంఖలంగా వదిలెయ్యడం, మరో చిత్రంలోని కథకు బలమైన ఒకమంచి మాటను కట్ చేసి పారెయ్యమనడమూ క్షంతవ్యంకాదు. తాతమ్మకలవంటి చిత్రానికి ఉత్తమ కథా చిత్రంగా ఎవార్డు యిచ్చిన ప్రభుత్వాలున్న యీరోజుల్లో నేను మంచి చిత్రాలూ క్లాస్ చిత్రాలూ ప్రగతిగతిని నిరూపించే చిత్రాలూ ఎందుకు తియ్యాలి అని ప్రశ్నించారొక ప్రముఖ నిర్మాత యిటీవల! నిజమేమరి!! అంతకు ముందు సంవత్సరం అక్కినేని చిత్రానికి ఎవార్డు యిస్తే పైసంవత్సరం రామారావు చిత్రానికి ముట్టజెప్పొద్దా! లేకపోతే గౌరవాలు ఎలా మిగుల్తాయి ప్రభుత్వానికి?! బ్రహ్మాండమైన రేప్ సీనుకి (కవిత) టాక్స్ ఎగ్జెంప్షన్ యిచ్చిన ప్రభుత్వాలు మన సభ్యత మన సంస్కృతి మన సాంప్రదాయం మనజాతి మన నీతి గురించి విస్మృతంగా ప్రచారం చేసిన "సుడిగుండాల్ని" మాడుపగిలే దెబ్బకొడితే గొప్ప! తప్పయింది, యిక యిలాటి చెత్త చిత్రాలు తీసి నష్టపోకూడదు అని ఆదుర్తీ అక్కినేనీ లెంపలు వేసుకుని దసరాబుల్లోళ్ళకూ ప్రేమనగర్‌లకూ దిగజారితే అభినందనీయం కాదామరి!! జనతాపార్టీ కాంగ్రెస్ నియంతల్ని చితగ్గొట్టి ప్రభుత్వంలోకి వచ్చిన రోజున దేశం ఎంతో ఆనందించింది. నిజానికి మరో దీపావళి పండగ జరుపుకుంది. ఆ ఆనందం ఆ సంతోషం ఎంతోకాలం నిలబడలేదు, అంతా నెలతిరక్కుండానే ఏదో అయోమయం ఆవరించింది. చరిత్రలో ఏనాడూ కనబడని వినబడని జయప్రకాష్ తాలూకు వాళ్లూ మొరార్జీ తాలూకువాళ్ళూ అందరూ గవర్నర్లూ తదితర అధినేతలూ అయి కూర్చున్నారు. వాళ్ళు ఏది చేస్తే అది ఘనకార్యం. మరీ కొందరి "ప్రగతిబుద్ధులు" పిచ్చితుగ్లక్‌ను తలపుకు తెస్తున్నాయి. వ్యభిచార నేరాలమీదా మద్యపాన నిషేధాలమీదా వీళ్ళకేర్పడ్డ అత్యంతాసక్తి, ఆకలితో రగిలే ప్రజల కడుపులమీదా పెరిగిపోతున్న ధరలతో కుస్తీ పట్టలేక చస్తున్న మధ్యతరగతి దరిద్రులమీదా కనబడడంలేదు! ఇదే విధంగా మరికొన్ని మాసాలు సాగితే పోయిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాగూ పోయింది, దేశం కూడా అరాజకం పాలైపోక తప్పదు! జయప్రకాష్ చెప్తున్న "టోటల్ రివల్యూషన్" అప్పుడొస్తుందేమో మరి!!



ప్రఖ్యాత నవలా రచయిత కొన్నిచిత్రాలకు సంభాషణకర్త శ్రీ విశ్వప్రసాద్ ఒక చిత్రాన్ని ప్రారంభించారు భగవాన్ ప్రొడక్షన్స్ బేనర్ మీద. ఆయనే దర్శకత్వం వహిస్తున్న యీ చిత్రానికి నిర్మాత శ్రీ కె. కాశీ విశ్వేశ్వరరావు. రికార్డింగ్ ప్రారంభించిన సందర్భంగా తీసిన స్టిల్ యిది. నిర్మాత దర్శకుడు నటి జయసుధ ప్రొడక్షన్ కె. ఎమ్. నాయుడు కనిపిస్తారిందులో!

అవీ యివీ

(3వ పేజీ తరువాయి)

సిపాదాల దగ్గర బానిసగా మారిపోతాడు. నువ్వు చెప్పింది వేదం, నువ్వు గీసింది గీత. కొంతమంది వెధవలతో పోయి ఎన్ని వెధవపన్లు చేస్తే ఏ మొస్తుంది మన్ను! చెయ్! ఇలాటి చోట చెయ్! అంతే! అది చాలు జీవితానికి!" — ఉపన్యాసంలా సాగిపోతోందతడి ధోరణి!

"ఎంత సాహసం! నా ముఖం మీదే అంటాడా, నేను ఎంతోమందితో ఎన్నో వెధవపన్లు చేశానని!"-ఆశ్చర్యపోయింది. కోపం ముంచుకొచ్చింది. ఆలోచించింది. అతడు చెప్పే మాటల్లో యదార్థం కూడా కనిపించింది.

వచ్చిన అవకాశాన్ని జారవిడుచుకో కూడదు. కావాలంటే రాదు ఎవరికీ యీ అంతస్థు! ఒప్పుకుందామనిపించింది. కాని కొస్త ఆత్మాభిమానం అడ్డొచ్చింది!

"మీరు చెప్పిన రెండు రోజులూ నాకు తీరుబడిలేదు. షూటింగులున్నాయి"

"షూటింగులూచూసుకో. అదృష్టాన్ని సాధించుకో. అదంతా నేను చూసుకుంటాను"-సంతృప్తిగా జవాబిచ్చాడు రామ్!

(తరువాయి 14వ పేజీలో)

ఎం. ఎ. ఖాదర్—పురుషోత్తమపట్నం
అందమె ఆనందం సినిమా చూశాను. అబ్బ! ఆ ఎత్తులు ఆ పైజులు కళ్ళ ముందే కనబడుతున్నాయి. నిద్ర పట్టడం లేదు. ఏం చెయ్యను?

సముద్రతీరానికిపోయి యిసుక తడిపి రెండు కుప్పలుగా చేసుకుని వాటిమీద పడుకోండి బొక్కబోర్లా చేతులు నలుపుకుంటూ. కొందరాడవాళ్ళుకూడా అంతే, ఎంతున్నా అందాలికే తప్ప అవసరానికి పనికిరావు! కావలసిన తిమ్మిరి వుండదు!

నా గరల్‌ఫ్రెండ్ ఒకామెకు పెళ్ళయింది. కాపురానికివెళ్ళి నాలుగేళ్ళయినా సంతానం లేదు. పైజులు మాత్రం చక్కగా పెరిగిపోయాయి. ఆమె భర్తతోకూడా నాకున్న పరిచయాన్ని పురస్కరించుకుని యీ మధ్యనే ఆ యింటికి వెళ్ళడం ప్రారంభించాను. ఉన్నట్టుండి ఆమె గర్భవతి అయింది. ఏమిటంటారు కారణం?

మీరు వెళ్ళడం అన్నది కేవలం కోయిన్‌సైడ్ అయివుండచ్చు. అంతే. ఆమె భర్తకు లేని సమర్థత మీకుందన్న ఆరోపణ నేమచెయ్యను. ఎడారిలో ఎర్రగులాబీ పుయ్యదు. కాగా అది ఎడారి అయివుండదు. కాస్త లేటయివుంటుంది విత్తనం నాటుకుందుకు!

బి. వి. జగదేశ్వర్రావు-కొత్తపల్లి
శ్రీనివాస్ జయసుధను మెచ్చుకుంటాడు. మీరేమో అందాల సుందరి మంజులే నంటారు. మరి జయప్రదను ఎవరూ మెచ్చుకోరెందుచేత?

నాకలాటి పక్షపాతం లేదు. ఆడదంటే చాలు ఎవరైనా నాకంటికి అందంగానే వుంటుంది. కాస్త ఒళ్ళూ వయస్సూ వుంటే మరీ తట్టుకోలేనంత అందంగా కనిపిస్తుంది. ఆముగ్గురే కాదు రోజా రమణీ ఛాయాదేవీ కూడా కళ్ళముందు కనిపిస్తూనే వుంటారునాకు రెండు కొండ్లు పడ్డాక!

ఆడవిరాముడులో ఏముందని అంతగా విరగబడి చూస్తున్నారు జనం?

రామారావుగారి అదృష్టం!

బి. ముని అండ్ రమణ కొత్తపల్లి
శర్మాజీ! ఆడది కోరుకునే వరాలు రెండే రెండు. మరి మగాడు కోరుకునేవి?

నాలుగు. ఆ రెండూ కూడా మగాడికి ముఖ్యమే. తక్కిన రెండూ, ఒకటి వెరైటీ రెండు డబ్బు!

మల్లెతీగ వంటిది మగువజీవితం. ఎందువల్లనో కాస్త వివరిస్తారా?

సరైన దారి చూపించి సక్రమంగా పాకిస్తే సజావుగా అల్లుకుంటుంది. అడ్డమైన కర్రలూ పాతేసి పైన ఓ దిక్కుమాలిన పందిరేసి పట్టించుకోకుండా వదిలేస్తే దానిష్టమొచ్చిన చోటికల్లా పాకిపోయి డొంకలా అల్లుకుంటుంది అప్పుడప్పుడు దారి తప్పి వెర్రిమొక్కల్నికూడాచుట్టేసుకుంటూ!

ఎడిటర్స్ మెయిల్



వేసవి కాలమూ మల్లెపువ్వులూ చల్లనిరాత్రీ చందమామ! ఇక చెప్పాలా, కోరికలు కొరికి పారేస్తాయి నిలువు నిలువునా! రోజారమణిలో రగిలే వేడి ఉద్ధృత స్థాయిలో పడిందన్న దానికి పిటపిటలాడుతున్న పైట నిదర్శనంగా నిలబడింది. రావలసిన వాడు వచ్చేస్తే ఆ వేడీ యీ వేడీ కలిసి పెరిగి యెంత అన్న లెక్కల్ని ఆ పువ్వులు నిరూపిస్తాయి నలిగి వాడి ఒడిలి రాలి! లావణ్య వారి "గంగ యమున సరస్వతి" లో చూడచ్చు యీ మినియేచర్ రంభను!

బంగారక్క కన్య కుమారి చూశాను. దాసరిగారు యికనైనా తన పేరును టైటిల్ క్రిందకు మార్చుకుంటారని ఆశించవచ్చునా?

ఆదేం ఖర్మో గాని చక్కని టేకింగ్ అలవడ్డ తర్వాతా అందంగా కథ చెప్పడం ఆరంభమయాకా దెబ్బ తింటున్నాయి ఆయన చిత్రాలు. పేరు అక్కడే వుండనివ్వండి, ములిగిపోయిందేమిటి? రేపేదో చిత్రం శకీమని ఏడాదిపాటాడదన్న గ్యారంటీ ఏదేడిచింది గనుక!!

దంతుల రాజలింగయ్య-మంథాని
శ్రీరాముడికీ శ్రీకృష్ణుడికీ తేడా ఏమిటి?

శ్రీరాముడు ఒక్కభార్య చాలన్నాడు. శ్రీకృష్ణుడు భార్యలన్నవాళ్ళు ఎంత మందున్నా చాలరని నిరూపించాడు. అవసరాన్ని బట్టి అత్తమేనత్తఅన్నవి కూడా ఆలోచించవద్దన్నాడు. లేకేస్తు దేవుడు మనకు కృష్ణుడే గనుక ఆయన మాటే శిరోధార్యం!!

మీకు ఆడదాని వెనుక అందాలు బాగుంటాయా? ముందు అందాలు బాగుంటాయా?

ముందులన్నవి అల్టిమేట్‌గా ఎలాగూ ముఖ్యమే—కాని ఆ బాగుండడం అన్నది వెనుకనుంచి ప్రారంభమై తేనే అందం! రక్తి!

ఓ అమ్మాయి వుంది. వెనుక నుంచి చూశాను. ఓ! బ్రహ్మాండం అనిపించాయి జవజవలాడే మెత్తని ఎత్తులూ పెళ పెళలాడే శిలాఫలకంలాటి వీపూ! సైకిలు మీద పోయి ముఖం చూశాను అదో యిదిగా! అబ్బ! భయం వేసిందనుకోండి! ఏం చెయ్యమంటారు అలాటిది దొరికితే?

అలాటి ఆడదాని దురదృష్టాన్ని వెక్కిరించకూడదు. మీరూ అలాగే పుడతారు రేపు జన్మకి! మీ భయం పోగొట్టుకుని ఆమెలో భావాలు రగిలేలా చేసి మూడు పెగ్గులామెకు పోసి, చాలదనుకుంటే నాలుగు మీరు కొట్టేసి దీపాలు తీసెయ్యండి. అదే ముఖంలో సాక్షాత్తు రంభకనిపిస్తుంది మీకు—కాదంటే నాలుగు మూరల మల్లెచెండు కూడా కుక్కండి తల్లో!!

మరడాని రవికాంత్-ఏలూరు
ఒక అబ్బాయి ఒక అమ్మాయిని ప్రేమిస్తున్నాడు. ఆమెకూడా అంత ప్రేమగా చూస్తుందతణ్ణి. కాని అసలు విషయాని కొచ్చేసరికి 'అమ్మో, నాకొద్దు. నాకిష్టం లేదు!' అని తప్పించుకుని గది వదిలి బయటకొచ్చేస్తుంది. ఏమిటీ పరిస్థితికి కారణం?

నాకూ తటస్థపడిందీమధ్య అలాటిపెళ్ళాడే పిల్లొకతి. నాలుగేళ్ళ క్రితం ఒకసారిప్రయత్నించాను. దగ్గరకొచ్చిందే గాని నాకొద్దు నాకిష్టంలేదు అంది. ఇప్పుడు మళ్ళీ ప్రయత్నించాను ఒంటరిగా దొరికితే, లాక్కుంటే చేతుల్లోకి దూరిందే తప్ప, తప్పించుకుని బైట కొచ్చేసింది. "నాకొద్దు! నా కిష్టం లేదు! నాకు భయం!" అంది! కొంత మందికి ఒళ్ళొచ్చేస్తుందే గాని పాంత పుట్టదన్న "బంగారక్కలో" లోని దాసరి సిద్ధాంతం గుర్తుకొచ్చి నవ్వుకున్నాను. డొంకలా ఎదుగుతుందే తప్ప ఒక్కొక్క పూలపందిరి పువ్వులు పుయ్యదు! అది ఒకరకం జబ్బు!!

కొడాలి జగదీష్-తిరుంతిల్
మనిషికి సెక్సే జీవిత పరమావధి కాదని మీకూ తెలుసు. అటువంటప్పుడు సెక్స్ రాతలు రాసేస్తూ పత్రికలోని తక్కిన లోపాల్ని కప్పేసుకుంటున్నారు మీరు! కారణం?

తిండి తర్వాత సెక్సు ముఖ్యం మనిషన్నవాడి ఆరోగ్యానికి. సెక్స్ వద్దనుకున్నవాడు పెద్ద సినిక్ అవుతాడు సహజంగా! ఒక పెగ్గుముందుకి మూడు వాంతులు చేసుకునే ప్రతి చవటా మందు మంచిదికాదు మనిషి మనుగడకు అంటాడు, తోకతెగిన నక్క తక్కిన నక్కల్ని తోకలనవసరం కోసి పారేసుకోమన్నట్టుగా! తిండి వల్ల ఓపికా, ఓపికవల్ల వాంఛా, వాంఛ వల్ల ప్రయత్నం, దానివల్ల సంతృప్తి లభిస్తాయిమనిషికి. సెక్స్‌లో సంతృప్తి లేనివాడు గొప్ప రాజకీయ నాయకుడు కావచ్చునేమో గాని మనిషిగా బ్రతకడానికి అర్హుడు కాడు! ఇది నిజం!!

ఎల్. చంద్రమౌళి-గుంటూరు
మీ మొదటిరాత్రి ఎలా గడిచింది మీకు?

ఎక్స్‌పెక్ట చెయ్యలేమ అది మొదటిరాత్రి అని. ఇద్దరక్క చెల్లెళ్ళకు కావలా పెట్టి, నన్ను అభం శుభం తెలియని చిన్న కుర్రాణ్ణి నమ్మి, ఒకనాడు బొంబాయికి వెళ్ళారు వాళ్ళ అమ్మా నాన్నా. వాళ్ళు తిరిగొచ్చేసరికి వరసలు మారిపోయాయి. అక్క అన్నయ్య గారూ అన్న పాతవరసలోనే వుంది. చెల్లెలు మాత్రం బావగారూ అని మార్చుకుంది పిలుపు! అక్క బజారు కెడితే చెల్లెలు పరికిణీ పైకి దూర్చుకుని పెసరట్లు వేస్తోంది పొయ్యిదగ్గర. వెనకనుంచి కమ్ముకుని ముందుకు లాక్కుని శోభన్‌బాబు జయసుధను ఎత్తుకున్నట్టు ఎత్తుకుని పట్టుకుపోయి పక్కమీద పారేశాను. పెసరట్టు మాడి మాడి కంపుకొట్టేస్తున్నా! మాకథ మేం మానలేదు. కాగా నిజానికి అది మొదటి రాత్రికాదు. మొదటి ఉదయం!

దాసరి తొలిచిత్రాలు ఎందుకు హిట్ అయినట్టు? ఇప్పుడెందుకు వరుస పరాజయాలు?

ఎడిటర్స్ మెయిల్



బలంగా ఏపుగా ఎదిగిన చోట సుఖానికి లోటుండదుగాని ఎదుటివాడు కాస్త అర్భకుడైతేనే వస్తుంది యిబ్బంది. కాస్త అటుతిరుగు యిటుఒరుగు అని రిక్వెస్టుగా చూడాల్సి వుంటుంది ఆమె యిష్టానికి తన సుఖాన్ని పణంపెట్టి. చక్కగా సన్నంగా నాజూగ్గా ఎదిగిన ఎత్తుపల్లాల దగ్గర ఆ యిబ్బందివుండదు ఎటుపడితే అటు విసిరి పారేసుకోవచ్చు హాయిగా! రవీంద్రవారి "లవ్‌మేరేజ్‌లో" లో చూస్తారు పాఠకులు యీ జయచిత్రనూ కె. విజయనూ!

నిత్యజీవిత సంసారగాధలకు చాలా దగ్గరగా వెళ్ళేవారప్పుడు. రానురాను కవితాదృక్పధం భావావేశం రగిలాయి. అవి దెబ్బతీస్తున్నాయి. ఈ కాలపు మనిషికి కావలసింది కవితకాదు, కేవలం "పచ్చిమాట" అన్నది ఆయన అర్ధం చేసుకోగలిగితే మళ్ళీ మంచి (సక్సెస్‌ఫుల్) చిత్రాలొస్తాయి తప్పకుండా!

రామారావుగారు తాతమ్మకల ఫెయిల్యూర్‌గా అంగీకరించలేదు. కృష్ణ తన కురుక్షేత్రాన్ని ఫెయిల్యూర్‌గా అంగీకరించాడు. ఇద్దరికీ తేడా?

కృష్ణకీ కురుక్షేత్రానికీ "నిర్మాత" సంబంధం లేదు. కాగా ఒప్పేసుకోవడం పెద్దకష్టం కాదు. పాపం తాతమ్మకల రామారావు గారి సొంత చిత్రం. ఎలా ఒప్పుకుంటారు రఫీమని ఫెయిల్యూర్‌గా!

గుంటూరు వస్తే మీరు నా ఆతిధ్యాన్ని స్వీకరించాలి. ఏమంటారు?

తప్పకుండా! రెండురోజులుండాలనే వుంది నాకక్కడ ఏ వీధిలో ఏముందో తెలిసిన రసజ్ఞులైన మిత్రులు లభిస్తే! పండుమిరపకాయ పచ్చడికీ నాకార్యక్రమాలకూ చాలా అన్యోన్యత ఏర్పడుతుంది!

శోభన్‌బాబు సంస్థల్ని రామారావు గ్రద్దలా తన్నుకు పోతున్నాడు. అన్యాయం కాదా?

ఏమీకాదు! ఫెయిల్యూర్ చిత్రాల హీరోల్ని ఒదిలెయ్యడమూ సక్సెస్ వున్నచోట పడిగాపులు పడడమూ సర్వసహజం పరిశ్రమలో! అందుకే సక్సెస్‌ఫుల్ హీరోలు రేట్లు పెంచెయ్యడం కూడా న్యాయమే అనిపిస్తోంది నాకు. ఫెయిల్ అయినప్పుడు ఒదిలెయ్యడం లేదూ వీళ్ళు?

పెళ్ళికి ముందు ఎదురింటి జానకి బాగుంటే పెళ్ళి అయాక పక్కింటి సీత బాగుంటోంది. కారణం?

పెళ్ళి! ఆ పాడుపని చేసుకోకుండా వుంటే ఎంత బాగుండేది! ఎప్పుడూ అందరూ బాగానే వుండేవారు కదా ఎంచక్కా! అయినా యీ మాట ఓసారి మీ ఆవిడతో చెప్పెయ్యండి— ఆ బాగోగులేవో ఆవిడే తేల్చి పారేస్తుంది!!

టి. సుధీర్—తాడేపల్లిగూడెం

హీరోయిన్ హీరోని కౌగలించుకున్నప్పుడు (సినిమాల్లో) ఓకాలు మోకాలుదాకా పైకెత్తుతుంది. అది కామోద్రేకానికి నిదర్శనమా?

కొంతమంది సినిమా పిల్లలకి కామం మోకాల్లో వుంటుందని చెప్పడం దాని తాత్పర్యం! నేనెక్కడా చూశ్శేదు ఆ బాపతు కామం!!

రాజా చూసిన తర్వాత జయమాలిని మీద విరక్తి పుట్టింది. కారణం?

పగలగొట్టిన కొబ్బరి చెక్కల్లా తెల్లగా తళతళ్ళాడిన అపర్ణ ఉరువు బరువులు! నువ్వు తడిసినప్పుడు ఎంతో అందంగా వుంటావు అంటాడు అక్కినేని మంజులను "బంగారు బొమ్మలు" చిత్రంలో. తడిసిన పిల్లల్ని వర్ణిస్తూ మీరూ అదే అంటూ వుంటారు! మీ ఇద్దరి భావాలూ ఒకటిగా వూరేగడానికి కారణం?

ఆడది తడిసి కనిపించినప్పుడు మామూలుకన్నా ఎక్కువగా చూడ్డానికి అలవాటుపడలేదా మీరు? తడిసిన ఆడదానివిగ్రహంఅదోరకం "మంట" పుట్టిస్తుంది మగవాడి మస్తిష్కంలో!

దేవదాసుతో నాగేశ్వరావునూ కురుక్షేత్రం తీసి రామారావునూ ఆకాశమంతెత్తుకు పెంచాడు కృష్ణ. నిజానికి వాళ్ళిద్దరూ తీసే చిత్రాల్ని కృష్ణకు అంకితం యివ్వడం న్యాయం. ఏమంటారు?

ఆ అన్యాయానికి ప్రతికృతిగా ఆ యిద్దరేకాదు, రేపు శోభన్ బాబు కూడా పద్మాలయలో నటించవచ్చు. ఈ హీరోలమధ్య జరగనిదంటూ ఏదీ లేదు. కొన్నాళ్ళు ఎదురు చూడండి!

ఎ. శివ—గుంటూరు

ఎన్నో పత్రికలు చదివే నాకు కాగడా అంటే మరీ యిష్టం. కాస్త సెక్సు మినహాయిస్తే యింట్లో అందరికీ అందుబాటులో వుంటుంది కదా? ఏమంటారు?

ఇంట్లో అందరూ చదువుతూనే వుంటారు. అనవసరంగా ఆవేదన పడకండి మీరు. "నీతి" నోటిమాట వరకే. అవకాశం దొరికితే అందరూ చక్కాపోతారు హాఫ్ బాటిలొకటి పట్టుకుని ఆదరా బాదరా అనంతలక్ష్మి కొంపకేసి!

మన ప్రముఖ హీరోలు యిప్పటికీ పైపైన వెలుగుతున్నా ఒక ప్రక్క కృష్ణ అంటే భయం అని నా నమ్మకం. ఎందువల్ల?

ఏ రోజున ఏం దుడుకు పనికి తలబడతాడోనన్న కంగారు సహజం నిమ్మకు నీరెత్తినట్టు నెమ్మదిగా బ్రతకాలనుకునే సాదా జీవితాలకి! రాగాపోగా తనకితను వెలుగు నించుకుందుకు బదులు కొందరి వెలుగుకి స్విచ్‌లా ఉపయోగపడుతున్నాడు కృష్ణ. అదే విచారం నాకు!

మద్రాసువస్తే మిమ్మల్ని పర్సనల్‌గా కలుసుకుని మాట్లాడడానికి వీలౌతుందా?

మీకుండాలి ఓపిక! నాకు వేరే పని లేదు!!

కొండవేటి బాలయ్య—సీతారామపురం

తను "చేసిన తప్పుడు పనుల" మీద తనే విచారణ కమీషన్ను వేసుకున్నాడు కర్నాటక ముఖ్యమంత్రి. మీకామెంట్?

నా స్నేహితుడొకడు అర్ధ రూపాయి యిచ్చి ఓ గోడ చాటుకి పోయాట్ట ఓ చీకట్లో. మర్నాడు లబో మన్నాడు ఏకాంతంగా నా దగ్గరకొచ్చి చచ్చిపోతానంటూ. నేను పది రూపాయలిచ్చాను, తనే ఓ డాక్టర్ దగ్గరకు పోయాడు! అతగాడు చేసిన ఆ చీకటి తప్పుకు శిక్షగా వాళ్ళనాన్న చేయించుకుంటే ఏం బాగుంటుంది ఇంజక్షను! నయంకానప్పుడు ఎలాగూ తప్పదా ఖర్మ తండ్రికి మరో పెద్ద డాక్టర్ను చూడ్డంలో!!

చాలామంది పెద్దవాళ్ళు రాజీనామాలు చేసేసి తర్వాత విత్‌డ్రా చేసేసుకుంటూ వుంటారు. సిగ్గు వెయ్యదూ?

ఒక బొత్తం వూడిపోతే బొత్తం వూడిపోయిందని చెప్పగలం మనం. అన్ని బొత్తాలూ వూడిపోయి అంతా బయట పడ్డాక మనం సిగ్గుపడాలిగాని అతగాడికేముంటుందింక సిగ్గు! అటు చూడకండి. అంతే మనం చెయ్యగలిగింది!

పదేళ్ళలో దరిద్రాన్నీ నిరుద్యోగసమస్యనూ నిర్మూలిస్తామన్నారు మొరార్జీ. సాధ్యమేనంటారా?

ప్రస్తుతానికి సాధ్యం! పదేళ్ళ తర్వాత అడగడానికి నిరుద్యోగులూ దరిద్రులూ వుంటారన్న గ్యారంటీ ఎక్కడేడిచింది గనుక? మరో అయిదేళ్ళలో వీళ్ళని మార్చి పారెయ్యమూ మనం! మా సుబ్బలక్ష్మికి నాలుగేళ్ళ నుంచి ప్రతిసారీ ప్రామిస్ చేస్తూనే వున్నాను వచ్చే వారం "నల్లీ"లో నెక్లెస్ తప్పకుండా కొనేస్తానని! సాగద్దూ!!

బొంబాయిలో ఫెర్నాండేస్‌ను ఘరావో చేశారు. రాంచీలో మొరార్జీ మీటింగు జరగనివ్వలేదు. ముజఫర్‌పూర్‌లో చంద్రశేఖర్‌ను కారెక్కనివ్వలేదు. ఎక్కడ చూసినా న్యూసెన్సు! ఏమిటిదంతా? ఎందుకీ తిరుగుబాటు?

ఎమర్జన్సీ పోవాలనీ ఫ్రీడమ్ కావాలనీ ఎందుకంతగా ఏడిచాం మనం! ఇందుకేగా? లేకపోతే—మనకిఫ్రీడమ్ ఏమిటి! ఇచ్చిన వాళ్ళకి బుద్ధిలేదు!!

ఆర్. కె. బుచ్చిబాబు-అచ్చంపేట

పడుచు పెళ్ళాం ముసలి మొగుడూ! పవిత్రత చెడకుండా ఆమె సుఖపడడానికి సరైన మార్గం చెబుతారా?

దేవుడిచ్చిన దేహాన్ని హింసపెట్టడం మహాపాపం. పవిత్రత అన్నది కర్తవ్య నిష్ఠలో వుంటుందిగాని చేతగాని తనంలోవుండదు. పడుచు పిల్లను చేసుకున్న చేతగాని ముసలాడికి ఎంతో కొంత శిక్ష అవసరం!

ఎస్. ఆర్. అవధాని-రాజమండ్రి

ఓపికున్నవాడికి ఒక్క ఆడది చాలదా?

చాలు! కాని ఒక్కొక్క ఆడదానిలో ఒక్కొక్కచోట ఒక్కొక్క రకం ఆకర్షణ వుంటుంది. అందరూ ఒకేలా వున్నప్పుడు మీరన్నదే నిజం!

ఆర్వేటి జగదీష్‌గుప్త-కర్నూలు

సెన్సారు వారు కట్ చేసిన భాగాలు ఎవరు దాస్తారు? ఎక్కడుంటాయి?

వాళ్ళు కట్ చేసిన ముక్కలు వాళ్ళ

(తరువాయి 11వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

సుదర్శన్—భీమరం

తారలు ఏవేవో రాస్తున్నారు. పొద్దున్నే లేస్తారట, దేవుడి పూజ చేస్తారట. తమ్ముణ్ణో చెల్లెల్నో ముద్దెట్టుకుంటారట. మీరు చెప్పండి, వాళ్ళనిజమైన నిత్య కృత్యాలేమిటో?

మీరు చెప్పినవన్నీ నిజమే. ఒక్కటే సందేహం. ఆ ముద్దెట్టుకోబడే వాళ్ళు తమ్ముళ్లా చెల్లెళ్లూనా లేక కొడుకులూ కూతుళ్లూనా? అదే తేలడం లేదు చాలా కొంపల్లో!

తెరమీద అర్ధ నగ్నంగా తప్పితే కనబడని తారలు మద్రాసులో జరిగిన అక్కినేని సన్మాన సభలో పట్టు చీరలు కట్టుకుని మగాళ్ళను తగలకుండా పొందిగ్గా కూర్చున్నారు! ఏమిటీ విచిత్రం?

బట్టలన్నవి విప్పవలసి వచ్చినప్పుడు విప్పితేనే అందం. అస్తమానూ విప్పి కనిపిస్తేనే అసహ్యం. పట్టు చీరల్లో చూసిన తర్వాతనే పట్టుబట్టి విప్పించాలనిపిస్తుంది. శృంగార మర్మాలు తారలకు కరతలామలకాలు!

కల్పనలో మురళీమోహన్ జయచిత్రకు తీసిన ఫొటోలకూ పుస్తకంలోంచి పడ్డ ఫొటోలకూ పోలికలేదు. కారణం?

ఈ ఫొటోలు మరో అమ్మాయివి కానంత వరకూ ఫరవాలేదు. కథ బాగానే నడుస్తుంది!

శర్మాజీ! మీకు లైఫ్‌లో లభించిన లక్కీ ఛాన్సు ఒకటి చెప్పగలరా?

అడగడానికే అవకాశంలేని అంతస్తున్న ఓ పిల్ల పెద్ద దుఃఖంలో పడిపోయిందో రోజున. బావురుమని మీదపడి ఏడిచేసింది గంధ గజేంద్రంలా మొత్తం బరువంతా నామీద పారేసి. తర్వాత ఏడవడం మానేసింది. మీద పడ్డమే మిగిలింది!! జన్మకో శివరాత్రి అన్నట్టు ఎప్పుడో ఎవరికో లభిస్తుందలాటి లక్కీఛాన్సు!

తనే పదవిలో వుండాలి. ఎదుటివాడు వుండకూడదు. ఎదుటివాడు పదవిలో వుంటే తను రాజీనామా? ఇదెక్కడి రాజనీతి?

పదవిలో వున్నవాడు తనకు పక్కలో బల్లెం అవుతాడనుకున్నప్పుడే సాధ్యం రాజీనామా లన్నవి. "నిన్న నేనేమీ చెయ్యను నీమీద ఒట్టు" అనేస్తే వెంటనే విత్‌డ్రా కూడా అవసరమేగదా! ఇది రాజనీతి కాక రాజీనామా చేసేసి యించక్కా యింటికి చక్కా పోవడం రాజనీతౌతుందా?!

దొంతుల రాజలింగయ్య—మంథాని

సంజయ్‌గాంధీ వివరాలు యింకా కొంచెం రాస్తే బాగుంటుంది. ఏమంటారు?

అల్లుడికి వచ్చి పడ్డ యిబ్బందుల్ని



అక్కున జేర్చుకున్నాడు రామారావు. కాని ఎందుకో ఆలోచనలో పడ్డారు కాస్త! అంత వరకూ వచ్చాక ఆలోచనలో పడ్డం జరిగితే "తక్కింది రేపు" అనుకోక తప్పదు మనం! ఇంకా యింకేదో ఏదోఏదో ఆశించిన ఆడపిల్ల అంతటితోనే అప్పటికి సరిపెట్టుకున్నా మర్నాడు మాత్రం యింత ముచ్చటగా ముందుకురాదు!

"ఎదురీత"లో ఒక దృశ్యం!!

చూశ్నేక తుపాకితో పేల్చుకుని మహాత్మాగాంధీగార్లో కలసి పోయారీమధ్య సంజయ్ గాంధీ మామగారు! పాపం, దుఃఖంలో వున్న మగాళ్ళను గురించిన వివరాలు ఎక్కువగా రాయరాదు!!

ఎమర్జన్సీలో జరిగిన తప్పులకు నేనే బాధ్యురాలిని అని ఒప్పుకుంది ఇందిరా గాంధీ. ఏ మగాడికుంది యిలా ఒప్పుకోగల గుండెధైర్యం?

ఎమర్జన్సీలో జరిగినవి "తప్పులు" కావు. ఘోరాలు. దారుణాలు. మీరంటున్నారు వాటిని "తప్పుల"ని! ఆవిడ ఆ మాటకూడా అనలేదు—సుతారంగా "మిస్టేక్స్" అందేతప్ప! అరిచి చచ్చినా ఆడది తప్పించుకుంటుందేగాని తప్పొప్పుకోదు!!

బి. శ్రీనివాస్—హైద్రాబాద్

ఒకే పాఠకుని పేరు ఒకే సంచికలో నాలుగైదు చోట్ల పడుతోంది. ఎందుకింత పక్షపాతం మీకు?

ఉత్తరాలన్నీ వరుసక్రమంలో వుంటవుగదా! ప్రశ్నలు బాగుంటే అందరికీ అవకాశం వుంటుంది. మరీ ప్రభ పత్రికల ప్రశ్నలడిగితేనే వస్తుంది రక్తి!

ఎప్పుడు చూసినా మొదళ్ళు ఎత్తులు అంటూ వుంటారు. బోరు కొట్టడంలేదు మీకు?

అక్కడ బోరు ఫీలయిన వాడు అంతటితో చచ్చినట్టే. బ్రతికున్న రక్త బలం గలవాడి కక్కడ రోజురోజుకీ రక్తీ ఆసక్తీ పెరుగుతుందే తప్ప బోరుకి అవకాశం వుండదు! సారీ ఫర్ యు!!

మీరు పూటుగా తాగేసి రాత్రి ఏ పదకొండు గంటలకో బయట కొచ్చేస్తే, దార్లో ఓ బలమైన బొద్దుగా ముద్దుగా వున్న ఆడపిల్ల ఎదురైతే ఏం చేస్తారు?

తాగిన తర్వాత బయట కెందుకు బుద్ధి లేక! తాగకముందే ఏడవాలి ఏ ఏర్పాటైనా! తాగడం నేరం కాదు నా దృష్టిలో. తాగి రోడ్డుమీదకు రావడం న్యూసెన్సు చెయ్యడం నేరాలు! మరింత నేరం కక్కుకోవడం. షూట్ చేసి పారెయ్యాలి అలాటి వాణ్ణి!

పి. ఉమామహేశ్వరరావు-రాజమండ్రి

జయసుధ సౌష్టవాలకూ దీప సౌష్టవాలకూ తేడా ఏమిటి?

జయసుధవి అందంగా వుంటాయి. దీపవి కాస్త యిబ్బంది కరంగానే ఎదిగాయి! మరీ యిబ్బంది పెట్టేంత పెరక్కూడదు కొన్ని కొన్ని!

అపర్ణ నడుముకూ గిరిజారాణి నడుముకూ తేడా ఎమిటి?

అపర్ణ నడుము ఆవిరి కుడుములా తయారైనా ఫర్వాలేదు వేడి వేడిగానే వుంది పొగలూ సెగలూ రగులుతూ. సినిమాల్లో చూసినంత వరకూ గిరిజారాణి కప్పుడే రెండు ముడతలొచ్చేశాయి నడుం దగ్గిర! కాస్తయినా కాపాడుకోవాలి యౌవనాన్ని!!

గొల్లపూడి బాలచంద్ర—మద్రాసు

సిరిసిరి మువ్వలో చివర్ని కూడా జయప్రదను మూగపిల్లగానే ఒదిలెయ్యడం బాగుండలేదు నాకు. ఏమంటారు?

అమ్మ బాబోయ్ అంటూ ఒక్కసారిగా హఠాత్తుగా అనేసేంత పని ఏంచేశాడు గనుక చంద్రమోహన్! సాఫీగా సాగిపోయే సందర్భాలు మూగగానే మిగిలిపోతాయి. హఠాత్ సంచలనం ఒలకదు!!

ఎస్. నానాజీ—కాకినాడ

శుక్లా పదవిలో వున్నంతవరకూ ఇంద్రుడు చంద్రుడు అందగాడు చక్కని సెన్సారింగ్....అంటూ తెగ పొగిడారు సినిమా వాళ్ళు. పదవిలోంచిపోగానే నరకాసురుడు హిరణ్యకశిపుడు అంటున్నారు! ఏం చెబుతారు సమాధానం?

పదవిపోయిన పురుషుడు వృద్ధాప్యంలోపడ్డ వితంతువుకంటె హీనం! తప్పదు!!

సావిత్రి వాణిశ్రీ లిద్దరూ ఆటో బయోగ్రఫీలు రాసుకుంటే ఎవరిది "రంజు"గా వుంటుంది?

సావిత్రిదే. వాణిశ్రీ జీవితంలో 'రంజు' తక్కువ. తాగి తాగనసీ తాగుతూ తాగుడు అలవాటు లేదనీ యిలాటి అబద్ధాలకు ఆస్కారంలేదు సావిత్రి జీవితంలో!!

శృంగారంలో సుఖం కంటె మానసికానందం అనుభూతి ముఖ్యం. మీకలాటి మానసికానుభూతి నందించిన పుణ్యాత్మురాలు ఎవరు?

రెండేళ్ళ పాటందించిందో సుందరి. సడన్‌గా ఒదిలేసింది తనకు తన ప్రోపర్టీయే ముఖ్యమనీ నా మగతనం కాదనీ! ఎప్పటికైనా మోసంచేసే మానసికానుభూతికంటె ఎప్పుడూ నీ దాన్ని కాదని చెబుతూ సమయానికి దొరుకుతూవుండే సుందరి మెరుగు!

ఎస్. ఆర్. అవధాని—రాజమండ్రి

ఏ పాపం బెడిసికొట్టిందంటారు యిందిరా గాంధీకి హఠాత్తుగా యింత అధః పతనం కావడానికి?

పెంచి పెద్ద చేసిన చాణుక్యుణ్ణి అతి క్రూరంగా అవమానించారు నందులు. కక్షకట్టి సమూలంగా సర్వనాశనం చేసి జుట్టు ముడేసుకున్నాడా మహానుభావుడు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నాడు జె. పి. తనను అరెస్టు చేస్తున్న సందర్భంలో! పెద్దల శాపాలూ ప్రతిజ్ఞలూ గాలికి పోవు!!

జనతా వాళ్ళు పరస్పరం కొట్టుకుచస్తున్నారు. అసహ్యంగా లేదూ?

నాకు లేదు! తలుపులు వేసుకుని వీధిలో వాళ్ళకి తెలియకుండా లోపల్లోపల తన్నుకుంటే తప్పుగాని పచ్చిపచ్చిగా రోడ్డుమీద పడి పత్రికల కెక్కి తన్నుకుంటే తప్పు కాదు! జనతావాళ్ళకి దాపరికాల్లేవు. రహస్యాల్లేవు. అభినందించండి వాళ్ళని! నేను అభినందిస్తున్నాను!

(తరువాయి 15వ పేజీలో)



ఆడపిల్ల అందాన్ని ద్విగుణీకృతం చేస్తుంది చిలిపితనం. ఎదుటి వాడు మరీ ఒట్టి అమాయకుడైనప్పుడే ఆమెకు మరింత ఆనందం. అయ్యోరామ అన్నట్టుగా నటిస్తుందే గాని నిజంగా ఆదే కావాలి. అంతవరకూ అర యించి కూడా పరాయి పిల్లని ముట్టుకోలేదన్న కుర్రాణ్ణి పడగ్గది దాటి పోనివ్వదే పిల్లా. రోజారమణి పడుచుతనాలకి చిరాకెందుకేర్పడిందో లావణ్యవారి "గంగ యమున సరస్వతి" లో తెలుస్తుంది మనకు! చిలిపితనానికి చెందిన చిరాకు మరింత ఆకర్షణ నిజానికి!

కాకులు పోయి గ్రద్దలొచ్చాయి

మార్చి 20 వ తేది వరకూ అదో విధమైన తేజస్సుతో ఒక రకం అహంతో వూరేగిన యిద్దరు మద్రాసు ప్రముఖ తారలకు 21 వ తారీఖున తలమీద పిడుగు పడ్డట్టయింది. సంజయ్ గాంధీకి యింత సడన్‌ఫాల్ వస్తుందని వూహించ లేదు వాళ్ళు. వాళ్ళే కాదు, ఎవరూ వూహించలేదు. కాని అతడి ఫాల్ గురించి వాళ్ళకి ఏర్పడినంత బాధ అందరికీ వుండదు గనుక ఆ యిద్దరిని గురించే ముఖ్యంగా పరిశీలించారు చాలమంది. రాగా పోగా ఆ యిద్దర్లో ఒకామెకు ఆల్‌రెడీ అతడి మీద అసహ్యం కలిగింది. ఆ ఫాల్‌కు సంతోషించింది. 'దేవుడా' అనుకుంది. రెండో ఆమెకు చాలా మన్నన లభించింది హైదరాబాద్‌లో అతడి దగ్గర. ఎంతో ఆనందంతో తిరిగి వచ్చింది తనను మంజూ మంజూ అని తెగ తిప్పుకుంటూ చెయ్యి పట్టుకుని వదలకుండా తిరిగాడని. నెలకి వారం రోజులు షూటింగుల్లో పాల్గోనరాదనీ బొంబాయికో ఢిల్లీకో పోతూ వుండాలనీ కూడా తీర్మానించు కుందట. మార్చి 21 తర్వాత ఆ వారం రోజులూ కూడా యిచ్చేసింది నిర్మాతలకు! కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వుంటే, సంజయ్ చైత్ర యాత్ర అలాగే సాగివుంటే ఫోత్ యిండియాకు సర్వాధికార్లు అయి వుండేవారు వీళ్ళు. వీళ్ళ లిస్టులో ఇంకో పదిమంది చేరి వుండేవారు! చిన్న 'రింగ్' లు కాక "సంజయ్ రింగ్" ఒకటి తయారై వుండేది ఎంతమందీ గుండెలమీద కుంపటిలా. నిర్మాతల షూటింగులు సడన్‌గా క్యాన్సిల్ అయిపోయి గోల పెట్టేసే వారు. పెద్ద పెద్ద గెస్టు హవుసుల్లో తారలు (కొందరు) పగలు కూడా మందుకీ మగాళ్ళకీ మధ్య నలుగుతూ వుండేవారు. గవర్నరు పట్వారీ వుండేవాడు కారు, ఆయన స్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఏర్పాట్లూ ఉండేవి కావు. మద్రాసుకి లీలా విలాస భూయిష్టమయిన 'సంజయ్ లైఫ్' పోయింది! పట్వారీ ప్రొహిబిషన్ వచ్చింది!

భామలు తప్పితే బాటిల్స్ దొరకవింక

ఛీ ఛీ దుర్మార్గం, పాడుప్రభుత్వం అంది యీ మధ్య ఓ ఛోటా తార మద్రాసులో ప్రొహిబిషన్ మళ్ళీ స్ట్రిక్ట్ చేసేశారు అనగానే జనతా పోతుంది యీసారికూడా. ఛస్తే రాదీరాష్ట్రంలో అంది కాస్త కసిగా. ఆతారే కాదు అనేకమందినోట యిదేమాట వినబడుతోంది. ఈ సంచిక పాఠకుల చేతుల్లోకి చేరే సరికి ఎన్నికలు అయిపోతాయి గనుక రాష్ట్రం ముమ్మాటికీ సినీ నటుడు యం. జి. రామచంద్రన్ చేతుల్లో పడక తప్పదు. అనవసరంగా ప్రొహిబిషన్ ప్రొహిబిషన్ అంటూ చట్టానికి అర్జంటుగా అడ్డమైన సవరణలూ చేస్తూ జనతాకి పడవలసిన సుమారు అయిదారు లక్షల ఓట్లూ పడకుండాచేశారు గవర్నరు పట్వారీ! యం. జి. ఆర్. కూడా ప్రొహిబిషనిస్టే. కాగా చుక్కకి కరువొస్తుంది రేపట్నుంచి మద్రాసు. ఇదే పెద్ద బాధగావుంది చాలా మందికిప్పుడు సర్వత్రా! నిక్షేపంగా వున్న రాష్ట్రానికి తాగడం నేర్పింది రాజకీయవేత్తలే. తీరా బాగా నేర్చుకున్నాక 'ఛీ ఛీ! తాగ కూడదు' అని బుద్ధి చెప్పి జైళ్ళలోకి తోసేస్తున్నదీ వీళ్ళే!

వింధ్యసాత్పురాలమధ్య-పసివాడు బాలకృష్ణ!

రామారావుగారు అనార్కలిగా దీపను బుక్ చేసిన వార్త పాఠకులకు తెలిసిందే. యీమధ్య దీపకు పెరిగి పోయిన ఒళ్ళు చూస్తుంటే అనేక మందికి సింపతీ రగిలింది అయ్యో పాపం అని బాలకృష్ణమీద! ఆ అర్భకుడు ఎంత చక్కని నటుడైనా యింతటి గంధగజేంద్రం ముందు ఏమైపోతాడని భయపడుతున్నారు కొందరు. బాలకృష్ణ చిన్నసైజు పహిల్వాన్‌గానైనా మారాలి — ఏదో రకం కష్టపడి దీప మళ్ళీ చిన్న పిల్లగా చిన్న చిన్న సైజుల్లోకైనా దిగజారాలి. లేకపోతే జారి పడక తప్పదా వింధ్య సాత్పురాల నుంచి ఎంతటి వాడైనా అంటున్నారు అందమె ఆనందం చూసిన వాళ్ళెందరో!

కథ కంచికి పోతే సెక్స్ బట్ట విప్పేస్తోంది!

పూర్వం ఒళ్ళు విప్పి చూసించడానికిగాను ప్రత్యేకంగా సెక్సు తారలంటూ యిద్దరో ముగ్గురో వుండేవారు! ఇప్పుడు ప్రత్యేకించిన సెక్సు తారలెవరూ లేరు. హీరోయిను, వేంప్, డాన్సరు అన్న తేడాల్లేకుండా అందరూ చూపించేస్తున్నారు వున్న సరుకును వివిధ కోణాల నుంచి. మంచి కథలూ పవిత్రమైన కథనాలూ కావిప్పుడు కావలసింది. ఎండిపోయిన నులక మంచాలూ సెక్సే ఒలకబోస్తున్నాయి. అడ్డదిడ్డంగా ఎదిగిన అసహ్యమైన ఎత్తులున్న వాళ్లూ సెక్సే ఒలకబోస్తున్నారు. పెళ్ళికాని పిల్లలు పబ్లిక్ తోటల్లో తెగ తిరిగేసి పక్కనున్న చెరువుల్లో దూకేస్తున్నారు తడిసిపోయిన సొగసుల్ని హీరోల చేతుల్లోకి విసిరేసుకుని. కొన్ని హిట్ అవుతున్నాయి. సెక్స్ కారణం అంటున్నాం. కొన్ని ఫ్లాప్ అవుతున్నాయి సెక్స్ ఒక్కటే చాలదు జనానికి అని దిద్దుకుంటున్నాం. జీవితనౌకలో జయసుధదీ చాలా పవిత్రమైన పాత్ర. ఆ పాత్ర నుంచి సెక్సు అపేక్షించం మనం. కాని ఏ సీసులో చూసినా ఏ కోణం నుంచి చూసినా "అదే" కనిపిస్తుంది తప్ప "పాత్ర" పలకదు! విశ్వనాధ్ కెందుకింత "మతి" దారితప్పిందో తెలియదు. మొన్న మద్రాసులో శ్రీ పుల్లయ్యగారి పాత "అర్ధాంగి" చూశాం. పెద్దగా మేకప్‌లేవా రోజుల్లో హెయిర్ స్టైయిల్సూ ఐలేషెస్సూ అసలే లేవు. రెండు దశాబ్దాలముందు తయారైన ఆ చిత్రం చూస్తూంటే అడుగడుగునా గుండె కదలింది. నిజానికా చిత్రంలో అక్కినేని పాత్ర కొన్ని చిత్రాల్లో శోభన్‌బాబు పాత్రల్లాటి డమ్మీ పాత్రే. ఆయినా రాణించారు "కథ" కారణంగా. "ఇప్పుడు ఆ చిత్రం రిలీజైతే కొత్త చిత్రాల్ని చితగ్గొట్టి పారేస్తుంది" చూసిన వాళ్ళందరూ. రేపు ఆంధ్ర ప్రేక్షకులుకూడా అదే అంటారు మరోసారి ఆ చిత్రంచూసి. ఆ రోజుల్లో కథను కథగా సక్రమమైన నటుల్ని పాత్రలకు ఎన్నుకుని చెప్పేవారు నిర్మాతలు. నేడు కథతో పోటీ పడుతోంది సెక్సు. ఇందుకు కారణం తారలుకూడా. దర్శకుడు చెప్పకపోయినా ఎక్కడో ఒకచోట యినా వున్న సరుకు బయట పారేస్తే తప్ప నిద్రపట్టడం లేదు వీళ్ళకి 'రాజా' చిత్రంలో వున్న కాస్త రంజైన కథా అపర్ణ తొడల బరువుల్లో మునిగి పోయింది! మరో చిత్రంలోని మంచి కథ గిరిజారాణి బంమైన ఎత్తుల్లో యిరుక్కు పోయింది! జయసుధ ఉపరతి భంగిమలతో పక్కైపోయింది శ్రీధర్ ప్రతిభ కాస్తా మట్టికొట్టుకు పోయింది

ప్రేక్షకుల హస్తలాఘవానికి ఒక పరీక్ష హాత్‌కి సఫాయి

పద్మాలయ వారు "హాత్‌కి సఫాయి" హిందీ చిత్రాన్ని తెలుగులో నిర్మిస్తున్నారు. ఇందులో నాయకుడు కృష్ణ. నాయకీ మణులు మంజుల శ్రీవిద్య. హాత్‌కి సఫాయి అంటే హస్తలాఘవం అని అర్థం. కథానాయకులు యిద్దరుంటారు. ఒకడు పిక్‌పాకెట్. రెండో నాయకుడు స్మగ్లర్. యీ యిద్దరికీ మధ్య మంజుల శ్రీ విద్య! ఇక చెప్పాలా, ఆడియన్స్‌లో అతి వృద్ధులకం గలవాళ్ళు కూడా అక్కడక్కడ అప్పుడప్పుడు కాస్త హస్తలాఘవాన్ని ప్రదర్శించకుండా వూరుకోలేరు. ఈ చిత్రం తర్వాత పద్మాలయవారు ఒక వెరైటీ ఫోక్లోర్ ప్రారంభిస్తున్నారు పెద్ద ఎత్తున. అలనాటి చంద్రలేఖ పాతాళభైరవిల్లా ఓ వూపు వూపనున్న యీ చిత్రం ఆంధ్ర దేశాన్ని. ఇంక దేవదాసులూ కురుక్షేత్రాలూ తియ్యవనీ ఇతర్ల రేటు పెంచడం కంటె తన రేటు తగ్గకుండా చూసుకోవడమే ముఖ్యమనీ అంటున్నాడు కృష్ణ! అందుకు నిదర్శనంగా అనార్కలి తియ్యడంలేదు! అభినందించవలసిందే!

ఛారాటూలు

సావాస గాళ్ళులో జానకి లేపిన దుమ్ము!

స్టార్‌వేల్యూ, మార్కెట్, డిమాండ్, యిలాటి మాటలంటే నా కసహ్యం. శుద్ధ నాన్సెన్స్. ఇవన్నీ యిప్పుడు వినిపిస్తున్నాయి. మా రోజుల్లో మేమెప్పుడూ వినలేదు అంది షావుకారు జానకి సావాసగాళ్ళు చిత్రం శతదినోత్సవంలో ప్రసంగిస్తూ. ఆ రోజుల్లోమా మంచి సంస్థలుండేవారు. గొప్ప హిట్టయిన చిత్రాలు తీశారనీ అయితే కేవలం కథాబలమూ నిర్మాత మేధస్సే ముఖ్యంగా పరిగణింపబడేవనీ అన్నారామె. ఇప్పుడొస్తున్న అనేక చిత్రాల్లో ఏ విలువలూ కనబడ్డంలేదనీ వరుసగా చిత్రాలన్నీ గంగలో కలిసిపోతున్నా అనేక మంది నటీనటులు స్టార్‌వేల్యూ అంటూ ప్రతికేస్తున్నారనీ విమర్శించారు. తనను షావుకారుతో తెలుగు తెరకు పరిచయం చేసిన శ్రీ నాగిరెడ్డి గారికీ తన తొలి చిత్రం అనురాగం లోకి తీసుకున్న శ్రీ రామానాయుడికీ కృతజ్ఞతలు తెలుపుకుందామె. ఈ నాటి కొందరు నిర్మాతల దక్షతను గురించి ముచ్చటిస్తూ "మా మేకప్ మేనని పక్కకు పిల్చి ఒక యాభై రూపాయలుంటే యివ్వు, టిఫిన్లు తెప్పించాలి" అని అడుగుతున్నాడంది శ్రీమతి జానకి సభ హర్షధ్వానాల మధ్య! తెలుగులో తనకు తగిన సినిమాల్లేక పోయినా తెలుగుసభల్లో బ్రహ్మాండంగా విజృంభించింది మధ్య! నవ్వుతూనే దుమ్మెత్తి పోసేస్తోంది!

రాచకొండ రాసిన విజయలలిత కథ

ప్రఖ్యాత రచయిత రాచకొండ విశ్వనాథశాస్త్రి ఆ మధ్య ఓ చక్కని కథ రాశారు. ఎప్పటికీ మస్తిష్కంలో గుర్తుండిపోయే కథ అది. బ్రోతల్ యాక్టుమీద ఓ అమ్మాయిని పోలీసులు అరెస్టు చేస్తారా కథలో. కోర్టులో కేసు. ఆ అమ్మాయి యిలా చెప్పుకుంది కోర్టులో తన కథను. "నేను వ్యభిచారం చేశానని వీళ్ళు అరెస్టు చేసిన సమయంలో కుక్కకరిచి హాస్పిటల్లో చచ్చిపోయిన నా కొడుకు శవం దగ్గరున్నాను నేను. శవాన్ని దగ్గర పెట్టుకుని వ్యభిచారం చేసే తల్లివుంటుందా చెప్పండిసాబ్?" అందామె! హృదయ విదారకమైన సత్యం యిది. కాని పోలీసులకర్థంకాదు యీ సత్యమూ-యీ ఆవేదనా! సరిగ్గా అలాగే చెప్పుకుంటియిటీవల పోలీసులచే అరెస్టయిన విజయలలిత. విజయలలిత కుటుంబానికి బాగా తెలిసిన ఒక నాటి ప్రొడక్షన్ కుర్రాడు తన నిర్మాతతో వచ్చి "వీరి చిత్రంలో ఒక డాన్స్ వుంది. అది నువ్వు చేసిపెట్టాలి" అని అడిగాట్ట. మొత్తం మీద ఆ డాన్స్‌కు ఒప్పుకుంది విజయలలిత. వచ్చినాయన పదిహేను వందలు ఎడ్వాన్సు యిచ్చాట్ట. అంతే! అయిదు నిమిషాల్లో పదిమంది వచ్చి పడ్డారట ఇంట్లోకి పోలీసులు! అది సమయం సాయంత్రం నాలుగు గంటలకట! "ఖర్మకాలి ఏ తప్పుచేస్తే మాత్రం నాలుగ్గంటలకే ప్రారంభిస్తామటండీ?" అంటూ గొల్లుమంది చెక్కిళ్ళమీద కన్నీళ్ళు వెల్లువలై పారుతుండగా విజయలలిత. ఇంకా కొన్ని చెప్పింది జరిగిన "యదార్థ" విషయాలు! గతుక్కుమన్నాడు కాగడా శర్మ. ఓనార్చాడు! ఏం చెయ్యగల డంతకంటె! జరిగిన సంఘటన వింటుంటే సరిగ్గా రాచకొండ కథ గుర్తు కొచ్చింది!



ఈమె శ్యామ్ బెనిగల్ దర్శకత్వంలో తయారైన రవిరాజ్ ఇంటర్నేషనల్ వారి "అనసూయ"లో వాణిశ్రీ. పెళ్ళాం యింట్లో లేనప్పుడు యిష్టపడని పనిమనిషిని తోసేసుకున్నాడా పక్కమీదకు అన్న అనుమానం రావచ్చు యీ స్టిల్ చూసిన చాలా మందికి! కాని అది నిజం కాదిక్కడ. ఈమె అతగానికి భార్య అట! మరి ఎందుకొచ్చిందీ ఖర్మ అన్నది ఆ చిత్రం చూస్తేగాని విప్పి చెప్పలేం. పెళ్ళానికైతే మాత్రం యిన్నది ఒకటేడవదా? అని ప్రశ్నించవచ్చు రేపు మనల్ని ఆదర్శకులు! చూద్దాం సంగతేమిటో!

బుద్ధున్నవాడు చెయ్యడీ వెంచర్లు

నేను తీసింది నా టేస్టుకి చెందిన చిత్రం కాదు, కేవలం మాస్ కోసం తీసిన చెత్త చిత్రం. ఒప్పుకుంటాను. కాని అది హిట్టయింది. హిట్టవుతుందని నాకు ముందే తెలుసు అన్నాడు ఒక ప్రముఖ నిర్మాత యీ మధ్య కాగడా శర్మతో ముచ్చటిస్తూ. "ఇదివరకు కొన్ని చక్కని చిత్రాలు తీశాను. అంతంతగా పోయాయి. అడ్డమైనచెత్తచిత్రాలూ నాచిత్రాలకంటె లాభాల్ని తెచ్చాయి ఆయా నిర్మాతలకు. కనుక టేస్టూ లేదు దిబ్బా లేదు అన్న నిర్ణయానికొచ్చి యీ చిత్రం తీశాను. ఓ హీరో ఓ హీరోయినూ కాస్త కామెడీ కాస్తకథా అందులో బాగా క్రెయిమూ చివరికో స్టంటు హీరో తక్కిన వాళ్ళందర్నీ సేవ్ చెయ్యడమూ యివన్నీ గుది గుచ్చుకున్నాను. ఇలాటి కథలకు బుర్రపాడు చేసుకోనక్కర్లేదు. అరగంట పాటు ఆఫీసులో కూర్చుని రెండు సిగరెట్లు తగలేసి పారేస్తే వచ్చేస్తుంది కథ. నెల్లాళ్ళలో తీసిపారెయ్యవచ్చు. అలాగే తీసి పారేశాను. హిట్టయింది. డబ్బు సంపాదనే ముఖ్యం అనుకుంటే అందుకోసం బుర్ర పాడు చేసుకోనక్కర్లేదన్నది నాకు నేను రుజూ చేసుకున్నాను" అన్నారాయన అదో రకం సంతోషంతో!

"నాకూ వుంది మల్లీశ్వరులూ, మూగమనసులూ తియ్యాలని. కాని యీ రోజుల్లో అది రిస్కు" అంటూ "ఆ బాలయ్యగారి సినిమా చూడండి. ఏముందందులో ఫార్ములా మసాలా తప్పితే? బాగా పోతోంది" అన్నారు తనకు తోడు మరొక రున్నారన్న సంతృప్తితో! "కళా ఖండాలూ గాడిద గుడ్డు ప్రశంసలూ! ఎవడికండి కావాలి సీతాకళ్యాణాలు? బుద్ధున్నవాడూ బాగుపడాలనుకున్నవాడూ చెయ్యకూడదా వెంచర్లు!" — ఏం మాట్లడగలడు ఏ శర్మ అయితే మాత్రం! అంతా ప్రేక్షకుల దయ!

జీతం డబ్బులు కోసం ఆఫీసులోనే పడక!

యాభై లక్షలు ఖర్చైంది యీ మధ్య ఓ తెలుగు సినిమా కి. రిలీజయింది. దెబ్బ తింది కూడా. నిర్మాతలకి నష్టం లేదు. అమ్ముకున్నారు. కొనుక్కున్న వాళ్ళు మాత్రమే కొంపలమ్ముకోవలసి వచ్చింది. ఇదంతా సరదాగా వివరిస్తూ ఆ సంస్థలో పని చేసిన శాస్త్రిగారు "చివరికి నాజీతం డబ్బులు రాబట్టుకుందుకు నిండు జ్వరంలో వుండి కూడా రెండు రోజులు ఆ ఆఫీసులోనే పడుకోవలసి వచ్చింది. అన్నారు! "పాతికేళ్ళు పరిశ్రమలో వుండి యిన్నిన్ని కథలు అనుభవించాక యిప్పుడెక్కడికి కొత్తగా పోయి ఏం చేసుకుని బ్రతకాలి" అన్నారు కడుపు చెరువయేలా సన్నగా! "ఒకడికి ఒకడు దండం పెడితే ఆ దండంలో ఉండేది నీకేమో వుంది అది నాక్కావాలి అన్న స్వార్థమే తప్ప ప్రేమా విశ్వాసాలూ సున్న" అన్నారు అసహ్యాన్ని వ్యక్తం చేస్తూ! అదే యిప్పటి పరిశ్రమ పరిస్థితి నిజంగా!

బ్లాక్ అండ్ వైట్ చిత్రం ఇప్పటికే 8 లక్షలు!

నందనరావు 'పూర్ణమ్మ కథ' దర్శకుడు. మంచి ఉపజ్ఞ గలవాడు. కాలం కలిసి రాలేదు సరిగా. యీ 'పూర్ణమ్మకథ' కలర్ చిత్రంకాదు. బ్లాక్ అండ్ వైట్ చిత్రం. దీనికే యిప్పటికి ఎనిమిది లక్షలు ఖర్చు అయిందట. మరి కొంత ఖర్చు వుందట. బాలయ్య నిర్మించిన కలర్ చిత్రం (ఈనాటి యీ బంధం ఏనాటిదో) ఖర్చు అటూ యిటూగా ఎనిమిది లక్షలే. పైగా యిందులో హీరో (కృష్ణ) వున్నాడు. పూర్ణమ్మ కథలో హీరో నాగేష్. దీనికి యిప్పటికే ఎనిమిది లక్షలయితే ఏమిటి రేపు ఆ నిర్మాతల భవిష్యత్తు? తప్పెవరిదంటే నిజానికి ఎవరిదీ కాదు! నందనరావు సద్ధర్ముడు.




ఈ పిల్ల పేరు ప్రవీణ. ఓపికున్న మగాడికి కడవంత ముఖమూ చెరువంత చెక్కిళ్ళూ వున్నాయిక్కడ. పైట తిరిగిన ఒంపుల్లో కొత్తలు పటిష్టంగానే కనబడుతున్నాయి. "వెనకనించి" అన్న లేటెస్టు శృంగార సిద్ధాంతాన్ని అల్లురామలింగయ్య కూడా బాగా అర్థం చేసుకున్నట్టే కనిపిస్తోంది! ముందును తిప్పుకునే ఘట్టాన్ని ప్రేక్షకులు యీ బొమ్మలో చూడలేరు. కోటారెడ్డి దర్శకత్వంలో తయారైన "గీత సంగీత" లో మాత్రమే చూడగలరు!

నిర్మాతలు ఉత్తములు. కథ మంచిది. కాస్టు పెరిగి పోయింది. ఎందుకు? ఏమిటి? అన్నవి ప్రశ్నలు. ఎన్నో వున్నాయి యిలాటి, పూర్తయి యిబ్బందిలో పడిపోయిన చిత్ర విచిత్రాలు!

తప్పకుండా చూడదగ్గ చిత్రం ఓమనిషీ తిరిగిచూడు

ఓ మనిషీ తిరిగిచూడు చిత్రం విడుదలౌతోంది. లోపాలోపాల్ని గురించి ఒక సంచికలో చర్చించాము కూడా. ఏది ఏమైనా దర్శకుడి భావనా వైచిత్రికీ పాత్రపోషణ దక్షతకూ సహజత్వానికీ యీ చిత్రం చెప్పుకోదగ్గది. చిత్రం లాభనష్టాలతో సంబంధం లేకుండా ఆలోచిస్తే యిది సముజ్వల సందేశాత్మకం అని ఒప్పుకోక తప్పదు. వెట్టిచాకిరీని నిర్మూలించింది శ్రీమతి గాంధీ. అంతవరకూ ఆమెను అభినందించక తప్పదు. వెట్టి చాకిరీకి తర తరాలుగా లొంగిపోయిన ఓ కుటుంబం కథ యిది. కథకు చెందిన పాత్రలలో గోకిన రామారావు యీశ్వర్రావు మోహన్‌బాబు మురళీమోహన్ కె. విజయ తదితరులు రాటు దేలిన మహానటుల కంటె మిన్నగా నటించారు. ఇందిరాగాంధీని అభినందించడంలో తప్పులేదుగాని జె. పి. ఉద్యమాన్ని అవహేళన చెయ్యడంతో యిబ్బందిలో పడింది చిత్రం. తర్వాత యిప్పుడు అనాటి జె. పి. ఉద్యమానికి చెందిన అసందర్భాలన్నీ తొలగించి విడుదల చేస్తున్నట్టు వార్త! కథను కథగా తీస్తూ ఎవార్డులకు చెందిన కాకాలకు పాల్పడకుండా వుంటే నిర్మాతలకూ దర్శకులకూ యీ యిబ్బందులేర్పడవు. మొత్తం మీద దర్శకుడు దాసరి ప్రతిభా ప్రాభవాల్నిమరోసారి చూస్తారీ చిత్రీకరణలోనూ, పాత్రల్లోనూ నటీనటుల్లోనూ. నిర్మాత డిడ్డి శ్రీహరిరావు నిజంగా రిస్కే చేశారు. ఆ రిస్కు అభినందనీయం!

పరకాయ ప్రవేశం



ఆధికృతగలవాడికి అవసరం అర్జంటుగా ముంచుకురాదు. అలాటి వ్యక్తులతో అవసరాలన్నవి ఆడవాళ్ళకే అర్జంటుగా ముంచుకొస్తాయి. ఒళ్ళంతా చీరకట్టుకుని బ్లౌజులేని భుజాల్లోంచి రస స్పందన సృష్టించ గలరు కొందరాడవాళ్ళు. బాహుమూల రుచితో ప్రారంభమైన శృంగారమే శృంగారమన్న సరికొత్త సిద్ధాంతాన్ని దేన్నో నిర్వచించబోతున్నట్టున్నారు "ఎదురీత" నిర్మాతలు!

నమస్కారం రామారావుగారూ!

ఊ!....నమస్కారం! ఏమి? యిలా వచ్చారు?

చూసి వెడదామని!

ఏమిటి చూస్తారు?... చూశారుగా! ఇక చెప్పండి చెప్పేదేమిటో?

ఎందుకో సీరియస్‌గా వున్నారు?

వుండే వుండచ్చు. దానికి కారణము చెప్పవలెనా?

అదే సీరియస్ అంటున్నాను!

వుంటాం! అప్పుడప్పుడు వుండక తప్పదు!

సరే, వుండండి! బైదిబై, కంగ్రాట్యులేషన్స్! అడవి రాముడు అద్భుతంగా పోతోందట?

పోతోందట అని ప్రశ్న వేస్తూ కంగ్రాట్యులేషన్స్ దేనికి చెబుతున్నట్టు?

బాగా పోతున్నందుకు?

పోతుంటే చెప్పండి. పోతోందట అని ప్రశ్న వేస్తేనే ఆశ్చర్యపోయాం మేము!

సారీ! కంగ్రాట్యులేషన్స్! సరా?

అలా చెప్పండి. కాని ఆ చెప్పేదేదో నిర్మాతలకు చెప్పండి. నాకెందుకు?

మీ వల్లనేగదా అది అంత సక్సెస్ సాధిస్తోంది?

ఏమి—మనవల్ల అయినప్పుడు అన్ని చిత్రాలూ కూడా మేము నటించినవి సక్సెస్సే అవాలి. కొన్ని ఫెయిలవుతున్నప్పుడు ఆ ఫెయిల్యూర్స్‌కుకూడా బాధ్యులం మేమే గదా అవుతాము? ఫెయిల్యూరుకైనా సక్సెస్‌కైనా నిర్మాతలూ వారి కథలూ సాంకేతికులూ దర్శకులూ ఎందరో వుంటారు బాధ్యులు. మన ఒక్కరిలో ఏముంది, మరీ కొందరు మా చుట్టూ చేరి కాకా పట్టడం తప్పితే!

నేనెప్పుడూ మిమ్మల్ని కాకా పట్టలేదే?

అదికూడా తప్పేనంటాం మేము. పెద్దా చిన్నా అన్న తేడా వున్నంత వరకూ మీరు కూడా గౌరవించవలసిందే మమ్మల్ని!

గౌరవించడం వేరు. కాకాపట్టడం వేరూ కదా?

కాకా లేకుండా గౌరవించడం అన్నదెలా సాధ్యం! మీకు నిజంగా గౌరవమే వుంటే ఓ నమస్కారం పెట్టి కిక్కురు మనకుండా చక్కాపోవాలి. మా చిత్రాలంటూ సక్సెస్ లంటూ ప్రశంసలు దేనికి? కాగా మేము చెప్పేది గౌరవానికీ కాకాకూ అట్టే దూరం లేదన్నంత వరకే!

బాగుంది మీ నిర్వచనం! ఇంతకీ చిత్రాల సక్సెస్‌లకూ ఫెయిల్యూర్స్‌కూ మీ ప్రత్యేకమైన ఘనత ఏదీలేదనీ అంతా నిర్మాతలదీ దర్శకులదే ననీ అన్నారు గదా! మీ "కర్ణ" విజయానికి కారకులెవరు?

అది మీకు తెలుసు!

ఏమిటి నాకు తెలుసు!

కర్ణ సక్సెస్‌కు కురుక్షేత్రం కారణమని మీరేగా రాశారొకసారి?

అదీ నిజమే!

అదీ నిజమే అని నసుగుతారెందుకు మా దగ్గర? మేము ఒప్పుకుంటున్నాం మీరు ఒప్పుకున్న నిజాన్ని! పక్కని చిన్న గీత గియ్యబడ్డప్పుడే పెద్దగీతకు విలువ!

సో, మీరూ కృష్ణకు కృతజ్ఞత తెలపాలి?! ఏమంటారు?

కృష్ణగారి కెందుకు కృతజ్ఞత తెలపాలి మేము! ఆయన మా కెందునా పోటీ రాలేదు!

మరి?

పేరెన్నికగన్న మా పాత్రలకు పోటీగా నిలబడి మాకు పేరు పెంచిన దెవరో వారికి కృతజ్ఞులుగా నిలబడాలి! అలాటి వారికెప్పుడూ చెయ్యెత్తి దండం పెట్టవచ్చు!

కాగా, శోభన్‌బాబు కారణంగా మీ కర్ణ విజయాన్ని సాధించిందంటారు?

—ఉండాలిగా ఎవరోఒకరు ఒకరి విజయానికి కారకులు!

వెరీగుడ్! మరి అడవిరాముడు సక్సెస్‌కు కారకులు ఎవరు?

నిర్మాతలూ, సాంకేతికులూ సహనటీనటులూ! మరెవరూ కారకులక్కడ!

మీరు కారణం కాదంటారా?

మేము నిమిత్త మాత్రులం!

అటువంటప్పుడు మీరు మాత్రమే రేటు ఎందుకు తెగ పెంచేసుకున్నట్టు?

డిమాండ్ వుంది గనుక!

ఎలా వచ్చింది ఆ డిమాండ్?

చిత్రాలు సక్సెస్ అవుతున్నాయిగనుక!

చిత్రాల సక్సెస్‌కు మీరు కారణం కాదని మీరేగా అంటున్నారు?

మేమంటున్నాం! అది మా మంచితనం! మాసౌజన్యం! వాళ్ళు రేటు పెంచుతున్నారు. పుచ్చుకుంటున్నాం. మాదేముంది మధ్య?

కావి అదే చిత్రం సక్సెస్‌కు కారకులైన దర్శకులకూ సాంకేతికులకూ పెంచడం లేదే రేటు?

ఎందుకు పెంచాలి? ప్రత్యేకించి వాళ్ళు చేసిందేముందట వాళ్ళడ్యూటీ వాళ్ళు చేసుకు పోయారే తప్ప?

అలాగే మీ డ్యూటీ మీరు చేసేసి చక్కా వచ్చారు. మీకెందుకు రేటు పెంచాలన్నదే నా ప్రశ్న!

ఒకరు పెంచేదేముంది, దానంతట అదే పెరుగుతుంది పేరు ప్రతిష్ఠల్నిబట్టి! ఏమి — ఇంకొకళ్ళెవరో పెంచే వాళ్ళుండి వుంటే రామకృష్ణగారికి పెంచరెందుకని? కృష్ణగారికి పెంచరెందుకని?

అదే నేనంటున్నది: రేటు వాళ్ళు పెంచడం లేదు, డిమాండ్‌నుబట్టి మీరే పెంచుకున్నారు. పెంచుతున్నారు. ఒప్పుకుంటారా?

ఒప్పుకోను. రేటన్న దాన్ని డిమాండ్ పెంచుతోంది గాని మేము కాదు!

మీరు వేరూ, మీ డిమాండ్ వేరూనా?

ఎందుక్కాదు? మాచిత్రాలు వరుసగా రెండు దెబ్బతింటే మా కీ డిమాండ్ వుంటుందా? యీరేటు యిస్తారా? అందుచేత ఘనత అన్నది ఏదైనా వుంటే అది మాది కాదు, మాకున్న డిమాండ్‌ది. మాకింత డిమాండ్ యిచ్చిన ప్రజల్ది!

అయితే మీరేటు యింతగా పెరగడానికి కారణం ప్రజలంటారు?

ముమ్మాటికీ! జనతాను పవర్‌లోకి తెచ్చిందీ వాళ్ళే. మాకు డిమాండ్ యిచ్చిందీ వాళ్ళే. అందుకే వారంటే మాకెంతో గౌరవం!

ప్రజలు పెంచే డిమాండ్ దేవుడెరుగ్గాని యింతింత రేటు ఇచ్చుకోలేక పరిశ్రమ చస్తోంది! పరిశ్రమ మీడిమాండ్‌ను తగ్గించుకోమని కోరుతోంది!

కోరమనండి! పదిమందిని పోయి జనతా ప్రధాని మొరార్జీ యింటి ఎదురుగా నిలబడి కాస్త అధికారం తగ్గించుకోమని కూడా కోరమనండి! ఇచ్చిన గౌరవం తగ్గించుకోమన్న తర్వాత యింక ఆ గౌరవానికి అర్థమూ విలువా ఏమి ఏడుస్తుంది!?

ఏడవదు! కాని....నిర్మాతలు ఏడుస్తున్నారు యింతింత యిచ్చుకోలేమని!

ఏడిచే వాళ్ళకసలు మా కాంపౌండ్‌లోకి ప్రవేశమే వుండదు. ఇక్కడకు వచ్చే వాళ్ళు నవ్వుతూ వస్తారు. నవ్వుతూ వెడతారు.

ఫెయిలయిన నిర్మాతలుకూడా నవ్వుతూనే వెడతారా?

ఏడుస్తూ వెళ్ళడం మేము చూడలేదు. కాదంటే మరో చిత్రానికి కాల్ షీట్లు యిస్తాం కాస్త తొందరగా!

అదీ ఫెయిలయితే?

ఒకరి దురదృష్టానికి మనం బాధ్యులం కాము.

ఒకరి అదృష్టానికి మాత్రం మీరెలా బాధ్యులు కాగలరటువంటప్పుడు!?

అదృష్టమన్నది వస్తే అందరం పంచుకుంటాం; అది సహజం.

దురదృష్టాన్ని కూడా పంచుకోవాలిగా?

అందుకు గాను కొందరున్నారు పరిశ్రమలో అక్కడికి వెళ్ళమనండి. మనకా తీరుబడి లేదు!

ఇంతకీ విపరీతంగా పెంచేసుకున్న మీ రేటును తగ్గించుకుని పరిశ్రమకు కాస్త సహకరించలేరా?

నా రేటు తగ్గించుకుంటే నశించేది పరి

(తరువాయి 13 వ పేజీలో)

ఎడిటర్స్ మెయిల్

(6వ పేజీ తరువాయి)

కిచ్చేసి తమ దగ్గర వేరే దాచుకున్న అవే ముక్కల్ని తగిలించేసి మీ కోసం రిలీజ్ చేసేస్తూనే వున్నారు చాలా మంది! మీకు అన్యాయం జరగడం లేదని నా నమ్మకం!

ప్రేమ వివాహాలు రాణిస్తాయా? పెద్దలు చేసిన వివాహాలు రాణిస్తాయా?

ఇవి రాణిస్తాయి అవి రాణించవు అన్నదేదీ లేదు నిజానికి. రాణింపు అన్నది వారి వారి మెంటల్ 'యీక్వేషన్' మీదా ఎడ్జస్టు మెంట్సు మీదా ఆధారపడివుంటుంది. ఇదివరకే చెప్పాను ఒకటి గానుగెద్దూ మరొకటి మునిసిపల్ గిత్తా అయినప్పుడే వస్తుంది చిక్కు!

టోనాల మోహన్‌రావు-మిర్యాలగూడా

అందమె ఆనందం చిత్రంలో తల్లీ కూతుళ్ళుగా రాజశ్రీ జయప్రదల్ని చూస్తే మీకేమనిపించింది?

వచ్చేజన్మకయినా అలాటి తల్లి కూతుర్ని ప్రసాదించమని దేవుడికి మొక్కుకున్నాను! వేళకి టిఫినూ, బాగా "ఆకలి" వేసినప్పుడు పసందైన పెద్దవిందూ రెండూ దొరుకుతాయి అలాటి కొంపలో!

కె. ఎస్. రావు-రాజోలు

శర్మాజీ! మీకు అన్నలున్నారా?

అన్నలు కాదు, ఒక్క అన్నవున్నా ఎంతో సంతోషించేవాణ్ణి హాయిగా ఏ దేవికలాటి వదిననో పెళ్ళిచేసి! మరిది అంటే మురిపాల ప్రేమగల అలాటి వదినవున్న కొంపేకొంప!!

మరీ కక్కుర్తి కాకపోతే పనిమనిషి మీద మోజేమిటండీ ఖర్మ!

ఏం! పొడుగ్గా బలంగా పుష్టిగా ఎదిగిన పనిమనిషి కంటె పదింతలుంటుందా తక్కిన ఆడదాని కేదైనా! ఏ ఆడదైనా ఆడదే ఏదో ఒకరకం ఆకర్షణ వున్నంతవరకూ!

బులుసు సూరిబాబు—విశాఖ

సంజయ్‌గాంధీ శృంగార కాండ చదువుతున్నాను. చాలా బాగుంది. కాని వాళ్ళ గదిలో ఆమెకీ అతడికీ జరిగిన సంభాషణ మీకెలా తెలుసు? అన్నీ వివరంగా రాస్తున్నారే?

ఒక సాయిబ్బుగారికి ఓ యిల్లాలు బూరి పెట్టిందట. దాన్ని చుట్టూ తిప్పి చూసి ఆశ్చర్యపోయి "అరే! భూరీకీ బొక్కా లేదు, పూరణ మెలా దూరింది?" అన్నాడట. అలావుంది మీ ప్రశ్న. బంగ్లాదేశ్‌లో జరిగిన కల్లోలాన్నీ జరిగిన చరిత్రనూ ప్రచురిస్తోంది "ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ". ప్రతియిద్దరికీ మధ్య జరిగిన సంభాషణలన్నీ వస్తున్నాయందులో. రచయితకెలా తెలుసు అంటే ఏం చెప్పేది? రవి ఎరుంగనిది రచయిత ఎరుంగు! యదార్థానికి భిన్నంకానంత వరకూ రచనా శిల్పాన్ని గుర్తించాలి మీరు!!

వై. వి. ఎన్. రావు—నాందేడు

దేవుడన్న వాడు గుడిలోనే వుంటాడా? గుడికి వెళ్ళి దండం పెడితేనే దేవుడు గమనిస్తాడా?

అదో ఆశ! నేనూ వెళ్ళాను కొన్నాళ్ళపాటు రోజూ గుడికి. నవగ్రహాల్ని చుడుతుంటే, నా కంటె ముందు నడుస్తూ రోజూఎవరో ఒక పడుచు పిల్ల కనిపించేది. పిటపిటలాడే ఆ పొంగులూ, మెత్తమెత్తగా జవజవలాడుతూ కదిలే ఆ వెనక ఎత్తులూ, విశాలమైన వీపూ, పెనవేసుకుని ఉక్కిరి బిక్కిరి చేసెయ్యాలనిపించే చక్కని ఆ మెడా, దేవుణ్ణుంచీ నవగ్రహాలనుంచీ దూరంగా తీసుకుపోయేవి నన్ను. ఒక్కొక్కప్పుడు ఆ చుట్టడంలో ఒక్కొక్క పిల్ల ఎదురొచ్చేది యిరుకుదార్లో. చిన్న చిన్న స్నేహాలు పెరిగి పెద్ద పెద్ద హోటళ్ళ దాకా పోయాయి కూడా! అప్పట్నుంచీ దేవుణ్ణీ నవగ్రహాల్నీ నా బుర్రలోనే కట్టిపారేసుకున్నాను గుడికి పోవడం తగ్గించి! మగవాళ్ళ గుడీ ఆడవాళ్ళగుడీ అని వేరు వేరుగా ఏర్పాటు చేస్తే తప్ప దేవుడి పరువు దక్కడం కష్టం యీ రోజుల్లో!!

ఎ. వీరబ్రహ్మచారి—మిర్యాల గూడా

మీ సువిశాల సౌష్టవాంగి మంజుల మీకు మొదటిసారిగా ఎక్కడ ఎలా తటస్థపడింది? ఇంత స్నేహంలోకి ఎలా దారి తీసింది?

ముఖంలోకళా మాటలో చమత్కృతీ నవ్వులో నిష్కల్మషతా వున్న మగవాడికి ఆడ దానితో పరిచయమన్నదీ అర్ధ సెకనులో అయిపోతుంది. రెండుసార్లు నవ్విందా రెండు జన్మల దాకా పోదా బంధం. మొదటిసారి డాక్టర్ బాలకృష్ణ హాస్పిటల్లో కనిపించింది. ఎదురుగావున్న బల్లమీద కూర్చుంది ఎత్తు పల్లాల్ని ఏపుగాఎదిగిన ఊరువుల బరువుల్ని నా ముఖంమీద పారేసి. చూసి చూడనట్టు అటే చూస్తూ కూర్చున్నాను అప్పుడప్పుడు ఆ కళ్ళలోకి నా ఆశల్ని విసిరికొడుతూ. తలవంచుకుందోసారి కాస్త సిగ్గుతో. మళ్ళీ కాస్త తలఎత్తి చూసీచూడనట్టు ఓచూపు చూసి సిగ్గన్నట్టుగా కాస్త పైట సర్దుకుంది. సర్దుకోవద్దన్నట్టుగా స్పష్టంగా కాకుండా కాస్త సూచనగా చాలాచిన్నగా ఓ సంజ్ఞ విసిరాను. ఓ చిన్న నవ్వు నవ్వింది. డాక్టరుగారొచ్చారు. ఓ జోక్ విసిరాను. ఆయనతోబాటు ఆమెకూడా జత కలసింది పగలబడి నవ్వుతూ. అంతే సంగతులు! నన్ను మా యింటి దగ్గర దింపి తను వెళ్ళిపోయింది. మూడోసారి నేను దిగను నీయింటికే వస్తానన్నాను.

ఎడిటర్స్ మెయిల్

అస్తమాను నవ్వించ గలిగితే రోజూ పట్టుకు పోతాను అంది !!

మనలాటి పిచ్చివాళ్ళు పశువులుగానో పక్షులుగానో పుట్టినా బాగుండేది. వాపీ వరుసాలేకుండా ఎక్కడ పడితే అక్కడ దేన్ని పడితే దాన్ని ఇష్ట మొచ్చినట్టు అనుభవించేసేవాళ్ళం ! ఏమంటారు ?

మనుషులుగా పుట్టడమే మెరుగు. వాటికి మనకున్నన్ని ఛాన్సులు రావు! సంఖ్య తక్కువ !

హేమమాలినికీ దీపకూ తేడా ?

ఒకటి ఏపుగా ఎత్తుగా అందంగా ఎదిగిన అరటి చెట్టు. రెండోది పెద్ద పెద్ద పిలకలొచ్చేసిన తొందరగా ముదిరిన కందదుంప! అర్ధాంతరంగా అంతంత రాకూడదు ఆడదన్నదానికి!

పెమ్మరాజురామకృష్ణ—ఉండి

బి. సరోజాదేవి భర్తతో హనీమూన్ వెళ్ళినప్పుడు వాళ్ళ అమ్మకూడా వెళ్ళిందట ! అమ్మ ఎందుకు మధ్యలో పానకంలో పుడకలా ?

అల్లుడైనా ఒకడే కొడుకైనా ఒకడే ఆ తల్లికి ! సడన్‌గా ఆపిల్లచేత కొంపకి గుడ్‌బై కొట్టించేసి మరో చోటికెక్కటికైనా లేపుకుపోతే ? తల్లి కొంప కూలిపోదూ!!

మందలపురోశయ్య-బండ్లవారిపాలెం

సంజయ్‌గాంధీ మారుతీ వ్యవహారాల్లో పాపం వదినగారైన సోనియాగాంధీని ఎందుకు దూర్చినట్టు ?

ఒడినలమీద మక్కువలేని మరిది మరిదికాడు, శుద్ధ మోడు తప్ప! సంజయ్ ధన్యుడు !

ఎస్ ఎన్. మూర్తి-కాకినాడ

జనతా ప్రభుత్వం వచ్చింది గదా, అవినీతి లంచగొండితనం వగైరా సమసిపోగలవంటారా ?

మద్రాసుకు ప్రభుదాస్ పట్వారీ గవర్నరుగా వచ్చారు. ప్రొహిబిషన్ పర్మిట్ల చట్టాన్ని స్ట్రాంగ్‌గా సవరించారు. గవర్నమెంటు హాస్పిటల్ సర్జన్ లిక్కర్ పర్మిట్టుకు సర్టిఫికెట్ యివ్వాలి. ఆ తర్వాత ఇన్‌కమ్‌టాక్స్ సర్టిఫికేట్ కూడా గుదిగుచ్చాలి. ఇవి కాక పోలీసు ఎంక్వైరీ ఒకటి ఎలాగూ తప్పదు. కాగా పూర్వం పర్మిట్టుకి గాను యాభై రూపాయలు ఖర్చైతే యిప్పుడు ఆ ఖర్చు మూడొందలకు పెరిగింది ! ఇది చాలదూ జనతా ప్రభుత్వంలో "అవినీతి" "లంచగొండితనం" ఎంతగా అంతరిస్తాయో చెప్పడానికి ! ఎన్ని అట్రాసిటీస్ జరిగినా యీ దేశానికి ఎమర్జన్సీయే అవసర మనిపిస్తోంది తీరా చూస్తుంటే !!



వయసు మళ్ళిన పురుషుణ్ణి మరిగిన పడుచుపిల్ల సాధారణంగా మరి పడుచు కుర్రాణ్ణి కోరు కోదు. వయసు మళ్ళిన పురుషుడికి శాంతం నిగ్రహం ఎక్కువగా వుంటాయి. అతడు ప్రిపేర్ కాగల సమయానికి ఆమె రెడీ అవుతుంది. అదే పడుచు కుర్రాడైతే తొందర పాటెక్కువా రసాభాసుకు కారణం అవుతాడప్పుడప్పుడు. తగినన్ని అనుభవాలు లేకపోతే యిలా యీ పడుచుపిల్ల అతగాడి మీద యింత మోజు పడదు. రవీంద్రావారి "లవ్‌మేరేజ్"లో అల్లురామలింగయ్యా విజయభాను ! పుష్కలమైన ఆడతనానికి ప్రశిద్ధి యీ భామ!

ఎ. స్వామిబాబు-ఆదోని

ఆడపిల్లకు ముఖంమీద మొటిమలు ఎందుకు ఏర్పడతాయి ? ఎలాపోతాయి ?

కొవ్వు పెరగడంవల్ల మొటిమలు ఏర్పడతాయి. ఆ కొవ్వు కరిగించగల సమర్ధులు తటస్థపడినప్పుడు పోతాయి ! తిని కూర్చోవడం, దొరికిందే సుఖమనుకోవడం, సరైన సంతృప్తికి నిర్వచనం తెలియకపోవడం యివన్నీ కారణాలు ఆడపిల్లఅందవిహీనతలకు!

టి. యస్. జయచందర్-మద్రాసు

ఒకతార నామిత్రుడికి నోట్లో ఎండుచేపలు పెట్టినట్టు కలవచ్చిందట. కామెంట్ ప్లీజ్ !!

రక్షించాడు అంతవరకూ ! ఇంకేదీ పెట్టలేదుగదా !!

యం. ఎస్. ప్రసాద్-సూళ్ళూరుపేట

అందం అనే పదానికి మీ నిర్వచనం ?

కావాలన్న కాంక్ష రగిలించేది !

ఎస్. వెంకటేశ్వర్రావు-గుంటూరు

దీపవయస్సుకీ పెరిగిన సౌష్టవాలకీ పొంతన కనబడ్డం లేదు. కారణం ?

కోనసీమలో గంగాబొండం (కొబ్బరి) తోటలువుంటాయి. ఆ చెట్లు నేలను అంటిపెట్టుకుని వుంటాయి. కాయలు ఒంగి కోసుకోవాలి మనం. అంత చిన్నచెట్టు నాలుగొందల కాయలు కాస్తుంది. అది భూసారం. కొందరాడవాళ్ళుకూడా అంతే!!

సి. వి. చలపతిరావు—గుడివాడ

అమావాస్య పౌర్ణమిలలో మీకు ఏదంటే యిష్టం ?

ముందింటి వాళ్ళ కంట బడకుండా వెనక యింటిలోకి దూరవలసి వచ్చినప్పుడు అమావాస్య చాలా అవసరం. టెర్రస్ మీద మల్లెపువ్వుల మదవతి జతగా పరిచిన పరుపుల మీద కూర్చుని, పల్చని సిల్కు పరికిణీ చిరుగాలికి కదులుతుంటే గ్లాసుల్లో సోడాలు నింపే సమయానికి వెన్నెల ఎత్తుగా కులికే ఆమె ఎదలా తళతళ్ళాడాలి !

నిన్న మొన్నటి పాప దీప. అప్పుడే అయిపోయింద పీపా. కాస్త జాగ్రత్తపడమని చెప్పకూడదూ ?

జాగ్రత్త పడుతోంది గనుకనే మరింత పెంచుకుంటోంది పకడ్బందీగా. ఇప్పటి పరిశ్రమకూ ప్రేక్షకులకూ కావలసినదీ అదే ఎక్కువగా. అందమె ఆనందం చిత్రం ఆ చిత్రానికి ముందూ వెనుకా వెళ్ళిన అనేక చిత్రాలకంటె నయం. బాగా కలక్టు చేసింది !

ఆడది సహజంగా రోజుకి ఎన్నిసార్లు పైట సర్దుకుంటుంది ?

అది సరికొత్త కొత్తపురుషులెందరెదురౌతారన్న దానిమీద ఆధారపడి వుంటుంది. మరీ పాతబడ్డ వాళ్ళకి ఆ అదృష్టం దక్కదు !

నెలకాకుండా మూడురోజులు ముందే బహిష్టు అయిపోయే ఆడదానిలా కాగడా వూహించని విధంగా మూడురోజులు ముందే వచ్చేస్తోంది! ఏమిటీ విచిత్రం?

బహిష్టు అన్నది అప్పుడప్పుడు వూహించని సరికొత్త ఊపు తగిలినప్పుడు కూడా వచ్చేస్తూవుంటుంది. ఇప్పుడు రాసిపారెయ్యడమే మన డ్యూటీ. బిజినెస్‌కు చెందిన తలనొప్పంతా మా డాక్టరు గారిది. కాగా రిలాక్స్‌లో పడ్డ మనకిప్పుడు ఊపు కాస్త జాస్తీ కావడం సహజం !

పెమ్మరాజు రామకృష్ణ—ఉండి

క్రిందటి సంచికలో నేనురాసిన ప్రశ్నలు కొన్ని "అవధాని—రాజమండ్రి" పేరిట పడ్డాయి. నాపేరున పడ్డ ప్రశ్న నేను రాసింది కాదు. ఎందుకిలా జరిగినట్టు?

ఇలాంటి "అట్రాసిటీస్" అప్పుడప్పుడు తప్పవు ప్రింటింగు ప్రెస్సుల్లో. ఎక్కడో తప్పు పెట్టేస్తాడు పేజీలు కట్టేవాడు. సరిదిద్దమని చెబితే సరిదిద్దడం పేరుతో మరికొన్ని ఘోరాలు చేసేస్తాడు! సారీ !!

బి. నూకరెడ్డి—సంధిపేట

మా వూళ్ళో ఒక లక్షాధికారివున్నాడు. నలుగుర్ని పెట్టుకున్నాడు ఉంపుడుకత్తెలను. నిజానికి అతడికి ఆ శక్తిలేదు ! తనెంత గొప్ప సరసుడో చెప్పుకుందుకు యిలాటివి చేస్తూవుంటాడు ! మీరాతల్ని బట్టి చూస్తే మీరూ అంతే అనిపిస్తుంది నాకు. ఏమిటి మీజవాబు ?

ఆ నలుగుర్లో యిద్దర్ని లాగేసుకోండి మీ వైపుకు మీ 'శక్తి' చూపించి. డబ్బుపంపిస్తాను-యిక్కడికి డిస్పాచ్ చేసెయ్యండి వీలైతే తమతో సహా ! జీవితంలో అనేక దెబ్బలకు నిలబడ్డాను. ఇదో పెద్ద దెబ్బ కాదు, చూద్దురుగాని !!

వి. శివకుమారి—హైదరాబాదు

జీవితనౌక శోభన్ బాబును ముంచేసింది. విశ్వనాధ్ పరువు పోయింది. రాజుగారితో చెప్పారా?

ఎవరూ చెప్పనక్కర్లేదు. నిర్మాతలకు. తమ ఫలితాల్ని గురించి తమకు తక్షణం తెలుస్తుంది. హీరోకావడం కష్టంకాదు, ఇమేజ్ కాపాడు కోవడం నిలబెట్టుకోవడం మాత్రమే కష్టాలు!

సంజయ్‌గాంధీ యీమధ్య మారుతీ నుంచి రికార్డుల్ని తరలించడానికి ప్రయత్నించారు. ప్రజలు అడ్డుకున్నారు. మరి ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు ?

ప్రజల్ని అడ్డు పారేసింది ప్రభుత్వమే. ప్రతిదానికి ప్రభుత్వం సొంతంగా ముందుకు రాకూడదు. కొన్ని ప్రజల మీదకు తోసేస్తేనే గౌరవం! సంజయ్ మీద స్పర్ధ ప్రత్యేకంగా ప్రభుత్వానికుండ కూడదుగా !!

సిసింద్రులు



ప్రత్యేకమైన ఆకర్షణ ఒక్కొక్క ఆడపిల్లలో ఒక్కొక్కచోటగూడు కట్టుకుంటుంది. జయలక్ష్మికి విశాలమైన వెడల్పులూ రసాలు కురిసే పెద్ద నోరూ ప్రత్యేకాకర్షణ. ఆనోరూ ఆచూపూ ఆవెడల్పులూ రుచి మరిగిన మగవాడెవడూ బయటకు పోలేడు అంతగా వెద్దపనేదైనా వుంటే రేపటికి వాయిదా వేసుకుంటాడే తప్ప ! ప్రపూర్ణావారి 'బలేఅల్లుడు' లో చంద్రమోహన్ ఏదో ఒలకబోసుకుంటున్నాడామె దగ్గర గుండెల మీద చెయ్యేసుకుని !

షావుకారు జానకికి బహిరంగ లేఖలు

నిర్మాతలేఖ

శ్రీమతి షావుకారు జానకిగారికి నమస్కారములు —

సావాసగాళ్ళు శతదినోత్సవంలో మీ మాటలు విన్నాను. స్టార్‌వేల్యూ డిమాండ్ అన్నమాటలు మీకు నచ్చవన్నారు. అవి నాకు అప్రస్తుతం. పోతే నిర్మాతల మీద (యీ నాటి) ఒక చిన్న దాడి చేశారు. మీ మేకప్‌మేన్ను పక్కకి పిల్చి యాభై రూపాయలడిగి పుచ్చుకుని ఆర్టిస్టులకూ టెక్నీషియన్లకూ టిఫిన్లూ కాఫీలూ తెప్పించే నిర్మాతలు బయలుదేరారీనాడు అన్నారు మీరు. అవును. నిజమే. అక్కడే బాధకలిగింది నాకు. ఈ రోజు మీ మేకప్ మేన్ దగ్గర యాభై రూపాయలు అప్పు తీసుకున్న అభాగ్యుడు రేపు మీలాటి ప్రముఖ తారలకు లక్షలిచ్చే నిర్మాత కాలేడన్నది ఎక్కడుంది చెప్పండి! జీవితం ఒక జూదం నాదృష్టిలో. ఆ జూదంలో కొందరు గెలుస్తారు. కొందరు ఓడిపోతారు. మీ ప్రశంసల్ని అందుకున్న నాగిరెడ్డిగారు మీరు నటించిన తొలిచిత్రం షావుకారును ఎంత డబ్బుతో తీశారట! వాల్‌పోస్టర్లు కూడా మామూలు ప్రింటింగ్ ప్రెస్సులో ప్రింటు చేశారు. మీకు తెలియదా? శ్రీ చక్రపాణిగారు బక్కచిక్కిన యువ పత్రికకు మేటరు రాసుకుంటూ బీడీలు కాల్చుకునేవారా రోజుల్లో అదే ప్రెస్సులో. మీకు తెలుసు! కాలం కలిసొచ్చింది. స్టూడియో ఓనర్లుగా మారిపోయారు. మీ మేకప్‌మేన్ దగ్గర యాభై రూపాయలడుక్కున్న ఆ నిర్భాగ్య నిర్మాత అదృష్టం కలిసొస్తే రెండో చిత్రానికి లక్ష యిచ్చి మిమ్మల్ని బుక్ చెయ్యడనీ ఇంపాలాకార్లో తిరగడనీ ఏముంది చెప్పండి! తాత్కాలికంగా వుండే ఓటమిని న్యూనత పరచవచ్చునా మీలాటి మహిళా మణులు? మీరనుకున్నట్టు రేపు అతగాడు మరింత శిధిలమైపోవచ్చుకూడా. ఒప్పుకుంటాను. సుమారు ముప్ఫయ్ చిత్రాలు నిర్మించిన కన్నాంబ భర్తగారైన నాగభూషణంగారికి సరిగ్గా అన్నంపెట్టిందా యింతటి స్టేటస్సున్న మీ పరిశ్రమ చివరి రోజుల్లో? రైలెక్కినవాడు ఎక్కబోయేవాణ్ణి చోటు లేదని తోసెయ్యడం లాటిదేగదా యిది?

పైడిపర్రు పాపయ్య
నిర్మాత

ఆర్టిస్టులేఖ

అమ్మా ! తల్లీ! జానకీ,

నా ఆయుష్షుకూడా పోసుకుని బ్రతుకు. ఈనాటి పిలిం పరిశ్రమ ఎంత దౌర్భాగ్యంగా తయారైందో విప్పి చెప్పావు సావాసగాళ్ళు శతదినోత్సవంలో. ఆడవాళ్ళు సిగ్గు భిడియాలు ఒదిలేస్తే మగవాడు మానాభిమానాలు ఒదిలేశాడు. ఎన్నో ఆశలతో మీలాగే ఆర్టిస్టునౌదామని మద్రాసు వచ్చాను నేను. ఓ నాయుడుగారు టెస్టులన్నీ చేసి పనికొస్తావని చెప్పిచెప్పి చివరికి నా బోటి కొత్త పిల్లల్ని ఒదిలేసి పేరున్న పాతవాళ్ళనే వేసుకున్నారు. అయిదువేలు పెట్టుబడి పెడితే సెకండ్ హీరోయిన్ వేషం యిస్తానన్నాడు ఒక నిర్మాత. ఫస్టు హీరోయిన్ దగ్గరపదివేలూ హీరోవేషగాడి దగ్గర పదివేలూ చివరికి ఒక హాశ్యనటుడి దగ్గర మూడొందలూ కూడా తీసుకున్నాడు. ఆశపుట్టి అయిదు వేలూ యిచ్చాను ఒక మహమ్మద్ యిబ్రహీమ్‌కు గత్యంతరం లేక దేహాన్ని తణఖా పెట్టి. ఆ నిర్మాత మమ్మల్ని ఓ యిరవై మందిని వరంగల్ ప్రాంతంలో ఓ పల్లెటూరికి పట్టుకుపోయాడు జౌట్ డోర్ షూటింగుకని. సినిమా వాళ్ళంటే మోజు బాగావున్న ఆ వూరి మోతుబర్లు ఉచితంగా భోజనాలు పెట్టారు యిరవై రోజులపాటు మాకు. పన్నెండు రీళ్ళయిన తర్వాత డబ్బయిపోయింది. అతగాడు రహస్యంగా మా దగ్గర ఏడిచిన ఏడుపుకు సానుభూతి చూపించీ, మా భవిష్యత్తుని ఆశించీ చుట్టుపట్ల మోతుబర్లకందరికీ ప్రతిరోజూ ఒళ్ళమ్ముకుని ఆ డబ్బుకూడా అతగాడికే యిచ్చాం. సినిమా చాలా "చీప్"గా పూర్తయిపోయింది. ఏరియాల వాళ్ళని ఎలా ఎట్రాక్ట్ చేశాడో గాని చేశాడు. లాభాలు బాగా మిగిలాయి. చిత్రమేమిటంటే ఆ చిత్రంలో రెండు మూడు షాట్లలో తప్ప నేను లేను. ఫిలిం లేని కెమెరా రన్ అయింది నాలాగే మరో యిద్దరు ముగ్గురు డబ్బిచ్చి ఒళ్ళమ్ముకుని ఆదుకున్న వాళ్ళమీద! షూటింగ్ అయిపోగానే మమ్మల్ని ఆ వూరికి ఒదిలేసి అతగాడు చెక్కేశాడు! ఇది యీ నాటి నిర్మాత బ్రతుకు ! మా దౌర్భాగ్యం !

అప్పికట్ల వరద
సినీతార

హీరోలేఖ

శ్రీమతి జానకి గారికి, నమస్తే!

మీ ఉపన్యాసం విన్నాను. మీ బాధ గమనించాను. మాకు పేరొచ్చింది. గ్లామరేర్పడింది. స్టార్‌వేల్యూ పెరిగింది. డిమాండ్ హెచ్చింది. "ఇదంతా నేనొప్పుకోను యిదంతా నాన్సెన్స్" అన్నారు మీరు. మీరు ఒప్పుకుంటే మాకు స్టార్ వేల్యూ రాలేదు. మీరు ఒప్పుకోకపోతే పోదు. మీ మాటలకు సభికులు చప్పట్లు కొట్టారు. చూశాను. అది నిజానికి వాళ్ళ అలవాటు. ఒకర్ని మరొకరు విమర్శిస్తున్నప్పుడల్లా వాళ్ళు అదే చేస్తారెప్పుడూ. మాకు స్టార్‌వేల్యూ అన్నది ఒట్టి నాన్సెన్స్ అనిమీరనగానే వాళ్ళకి ఆనందం కలిగింది.

ఇది శుద్ధ చేతగాని తనం సినికిజం అంటాను నేను. ఇప్పుడు మీకు తమిళంలో పెద్ద డిమాండ్ వుంది. స్టార్‌వేల్యూ వుంది. కనుకనే లక్ష అడుగుతున్నారు మీరు. మీ కారణంగా మీ ప్రతిభ కారణంగా హిట్టయిన చిత్రాలు ఎన్నిలేవు? ఆ గొప్పదనాన్ని మీరు అనుభవించడం లేదా ! అలాగే మేమూ అనుభవిస్తున్నాం. మేము మరింతగా అనుభవిస్తున్నాం హీరోలం గనుకా హీరోయిజం యిప్పుడు ప్రజల మన్నన పొందుతోంది గనుకా. మనకు స్టార్‌వేల్యూ లేకపోతే లక్షలు ఎవడిస్తాడుపట్టుకొచ్చి? ప్రజల్లో మనకున్న డిమాండే మనస్టార్ వేల్యూ. మనం లేకుండా సినిమాలు తియ్యడానికి ఎన్ని దమ్ములుండాలి యీ రోజుల్లో నిర్మాత అన్నవాడికి ! నా తో ఏకీభవిస్తారనుకుంటాను. వుంటాను.

మీ రావు (హీరో)

జర్నలిష్టు లేఖ

జానకిగారూ ! నమస్సులు !

సావాసగాళ్ళు శతదినోత్సవంలో మీ ప్రసంగం విన్నాను. ఇంగ్లీషులో మాట్లాడినా తెలుగులోమాట్లాడినా మీకు మీరే సాటి. మీ నవ్వూ మీ మాటా మీ మూర్తీ మీ సమయస్ఫూర్తీ చూస్తున్నంతసేపూ పురివిప్పిన నెమలి కనిపిస్తుంది నాకు మీలో. అంతా బాగానే వుంది. కాని యీ నాటి స్టేటస్‌లేని స్ట్రేచర్‌లేని నిర్భాగ్యుడైన నిర్మాత మీద మీ విసురు ఎందుకో భరించలేకపోయాను.

పైకి రావాలని అందరికీ వుంటుంది.

(తరువాయి 14 వ పేజీలో)

పరకాయ ప్రవేశం

(10 వ పేజీ తరువాయి)

శ్రమే !

విచిత్రంగా వుంది మీ జవాబు !

విచిత్రంగా ఎందుకున్నది! డిమాండ్ వున్నది గనుక రేటు పెరిగింది. రేటు తగ్గించుకుంటే డిమాండ్ తగ్గిందని ప్రచారం చేసేది కూడా వీళ్ళే ! ప్రేమా విశ్వాసం అన్న వి అందర్లోనూ వుండవు. చాలా మంది ఎప్పుడే సందు దొరుకుతుందా ఏమి వాగుదామా అని ఎదురు చూస్తూనే వుంటారు !

అంటే మీకు చాలా మంది మీద నమ్మకం లేదు! అవునా ?

ఎల్లుండి మీరేమౌతాలో మీకు తెలుసా! మీ మీద మీకే నమ్మకం లేనప్పుడు యితర్లమీద ఎందుకుండాలి? నేనెవర్నీ నమ్మను. అది నా కనవసరం. మన రోజులు బాగుంటే మనచుట్టూ తిరుగుతారు. బాగుండని రోజున మనం వెళ్ళినా కనబడరు. అందుచేత నమ్మకాలన్న మాట శుద్ధ ఆత్మవంచన! మనం ఒప్పుకోం !!

మంచిది ! పోతే, అనార్కలీగా దీపను ఎన్నిక చేశారు. ఏమిటామెలోని ప్రత్యేకత ?

అందంగా వుంటుంది. చిన్న పిల్ల. చలాకీగా వుంటుంది !

చిన్నపిల్లే. కాని మరీ ఎదిగిపోయాయి యీ మధ్య అని పెద్ద కామెంట్ వినిపిస్తోంది ప్రజల నుంచి !

సరైన పనివున్న రోజున అవే కరిగి పోతాయి !

అంటే ? ఇంతవరకూ ఆ పిల్లకు సరైన పనిలేదని మీ అభిప్రాయమా ?

ఏం చూపించింది చెప్పండి! ఎక్కడ చూపించింది చెప్పండి ! ఒక్క మా కర్ణలో తప్ప ఎవరు మెచ్చుకున్నారామెను ? పని చేయించుకోవడం అంటే ఒళ్ళు బయట పారేయించడం కాదు.కొందరుచేస్తున్నదదే యిప్పుడు! మనకలాటి పనులు చేతకావు. రిజల్టు వచ్చేంతవరకూ గుంజీలు తీయిస్తాం ! ఓకే ! మీ వల్లనైనా కాస్త నా జూకు పడుతుందేమో చూద్దాం ! వస్తా ! నమస్తే!

సిసింద్రీలు

(13వ పేజీ తరువాయి)

ముఖ్యంగా పైకి రావాలన్న కోరిక అడుగున వున్న వాళ్ళకే గదా ఎక్కువగా వుంటుంది? అటువంటప్పుడు ఏదో సినిమా తీసుకుని ఏ కష్టాల్లోపడి రేపు గొప్పవాణ్ణి కావాలనుకుని ఎవరైనా ఆశిస్తే అందుకు ప్రయత్నిస్తే తప్పేమిటి? అందరూ పుట్టుకతోనే స్టేటస్‌తో డబ్బుతో పుట్టరుగా? నేను శుద్ధ 'రాటన్ లైఫ్' లోంచి వచ్చానని మీసాటి తార కె. ఆర్. విజయ సగర్వంగా ఒప్పుకోలేదు? ఎంతటి చిందర వందరైన జీవితంలోంచి పైకి పైపైకి వచ్చిందామె చెప్పండి? చిన్న చిన్న గుడిసెల్లో పడికీ పాతిక్కీ పడుకున్న వాళ్ళెందరో అవకాశాలూ అదృష్టమూ కలిసొచ్చి యివ్వుడు 'అమ్మా' అని పిలిపించుకుంటూ పెద్ద పెద్ద బంగళాల్లో 'రాత్రికైదువేలు' అంటూ కులకడంలేదా! రేసుకి ఆశతో ఎందరో వెడతారు. కొందరే గెలుస్తారు. గెలిచినవాడు ఓడినవాణ్ణి దౌర్భాగ్యుడనవచ్చునా — సపోజ్ తిరిగి కొంపకి చేరడానికి రెండు రూపాయలిమ్మని అడిగాడని! మీరు చెప్పిన నిర్మాతకూడా అంతే, ఏదో సాధించుకుందాం జీవితంలో అన్న తపనతో ఓ రాయి వేశాడు 'సినిమా' అంటూ! అది స్టేటస్సున్న మీలాటి వారికి తగిలింది. ఆ తర్వాత కృంగిపోయి వుంటాడు. అంతే గదా మేడమ్?!

సిరినివాస్ (జర్నలిష్టు)

షెక్స్పియర్ లేఖ

బ్రౌనకిగారూ, నమస్కారం! అన్యథా అనుకోవద్దు నాలేఖ చదివి. నేను ఏడెనిమిది చిత్రాలకు దర్శకత్వం వహించాను. దాదాపు ఒకటో ఆరో తప్పితే అన్నీబాగా వడిచాయి. నాకు చాలా మంచి పేరొచ్చింది. నాకిప్పుడు ఏడాదిపాటుగా ఒక్క చిత్రం కూడా లేదు. పిల్లా మేకా తో కట కట లాడి పోతున్నాను. నేను పనిచేసిన కంపెనీలన్నిటిలోను తొలుత నన్ను ఉపకరించుకున్నారే తప్ప తర్వాత వాళ్ళ 'కులం' వాళ్ళనే వేసుకున్నారు. ఎక్కడకు వెళ్ళినా 'మాకు మా వాడున్నాడండి, అంటున్నారు చప్పరిస్తూ. నిర్మాతకు స్టేటస్సూ స్టేచరూ అర్హత (అర్థింగా) వుండాలన్నారు సావాసగాళ్ళు శత దినోత్సవ సభలో. ఇవన్నీ వుండాలి. ఒప్పుకుంటాను. కాని ప్రేమ విశ్వాసం అభిమానం మానవతా దృక్పథం కుల మతానం గుర్తింపు యివేవీ అక్కర్లేదా? ఇవన్నీలేని డబ్బు ఒకటే స్టేటస్సా? ఏమంటారూ—ఇప్పటి నా దరిద్ర స్థితికి నేనే కారణం అంటారా! నా పొజిషన్‌లోకి వచ్చి ఆలోచిస్తే నాతప్పేదీ లేదని మీరు ముమ్మాటికీ ఒప్పుకుంటారు. కాని

అవి ఇవి

(4వపేజీ తరువాయి)

"ఎలా?"—అడిగింది.

"నువ్వక్కడకు చేరవలసింది రాత్రి తొమ్మిదింటికి. మళ్ళీ నేను నిన్నిక్కడకు చేర్చేది ఉదయం అయిదున్నరకి! చాలా?!"—ఆశ్చర్య పోయిందామె!

"ఎలా"—అంది మళ్ళీ!

"ఫ్లైయిట్‌లో వస్తావు. ఫ్లైయిట్‌లో పోతావు. అదేం పెద్ద ప్రోబ్లెమా అంత వాడికి!"

"సరే!—కాని—"

'నేనూ బాగుండా' లని కోరుకునే వాళ్ళకి ఏదో అర్హత ఉండాలన్నారు మీరు. ఏమిటి ఆ అర్హత? నా చరిత్ర వింటే నాకు ఏ అర్హత ముఖ్యంగా వుండి వుండవలసిందో గ్రహించ గలరుగా!? మరి సెలవు.

గిరి
దర్శకుడు

"కానీ లేదు! వంకాయాలేదు! చెప్పినట్టు చెయ్. మరో కంటి వాడికి తెలియకుండా వెళ్ళొచ్చేస్తావ్!"

"ఆ బాధ్యత మీది! మిమ్మల్ని నమ్మి ఎప్పుడూ చెయ్యని పని చేస్తున్నాను"

"నన్ను నమ్మింది ఎవత్తీ మోసపోలేదు. బంగళాల మీద బంగళాలు కొనుక్కుంది. ఆలిండియా లీడర్ల మధ్య తిరుగుతోంది!"

"అంటే? ఇలాటివి చాలా చేశారన్న మాట!"

"ఆ! చాలా అంటే చాలా కాదు! ఏదో చెయ్యక తప్పదుగా కొన్ని! నిన్ను గుంటూరుకు పంపిస్తున్నట్టే మంజులిని పంపిస్తున్నాను హైద్రాబాద్‌కి! తప్పదు-పైకి రావాలంటే యిలాటివన్నీ. తప్పదు!

"అక్కడ కూడా మాట్లాడేశారా?"

"కుక్కచావు చచ్చాను నీలాగే ఆమెను కూడా ఒప్పించడానికి! అదంతా ఒదిలెయ్ ఆరోజు 6 గంటలకి రెడీగా వుండాలి..." అంటూనే తుర్రుమన్నాడు రామ్ కార్లో వెనక్కికూడా తిరిగి చూడకుండా!

ప్రజల డబ్బేగా? ఇచ్చేస్తే పోలే!

ఎమర్జన్సీలో సెన్సారుకుగాను పంపబడ్డ 'కైసా కుర్సీకా' చిత్రం తాలూకు 'అవశేషాలు' సంజయ్ గాంధీకి చెందిన 'మారుతీ' ప్రాజక్టులో దొరికాయి. అమృత్ నహతా నిర్మించిన యీచిత్రం అప్పటి ప్రభుత్వానికి పక్కలోబల్లెం కావచ్చునన్న కారణంగా యిబ్బందుల్లో పడింది. సమాచార శాఖలో వుండవలసిన యీడబ్బాలు మారుతీకి ప్రయాణం చేసి 'దహనా' నికి నోచుకున్నట్టు వార్త! శుక్లామీదా సంజయ్‌మీదా సి. బి. ఐ. ఎంక్వైరీ సాగుతోంది. నాఫిలిం నాకివ్వాలి లేదా నష్టపరిహారం కోటిరూపాయలివ్వాలి అంటున్నాడు నహతా. ఫిలిం ఎక్కణ్ణుంచి వస్తుంది తగులడిపోయాక? డబ్బయితే పరవాలేదు ప్రజల దుందిగా ఇవ్వడానికి!

ఎడిటర్స్ మెయిల్

(7వ పేజీ తరువాయి)



ఒక్కొక్క యువతిలో ఒక్కొక్క ఆకర్షణ వుంటుంది. అందరిలోనూ ఒకేరకం ఆకర్షణలు వుండవు. అలాగే ఒక్కొక్క యువతి పడక తీరులో ఒక్కొక్క ఆకర్షణ వుంటుంది. పడక తీరుకు యీ మాత్రం చూపూ పెదవుల్లో రారమ్మన్న పిలుపూ జతపడితే యిక చెప్పక్కర్లేదు. ఆకలిగొన్న సింహం ఎదురు పడ్డ ఏనుగు మీదకు లంఘించినట్టే నడుస్తుంది కథ! కళాభారతి వారి "నిజం" చిత్రంలో హేమాచౌదరి పడక తీరు యిది! అందంగా పడుకోవడంకూడా ఒక ప్రత్యేకమైన టేలంటీరోజుల్లో !

కె. త్రినాథ్—హైదరాబాద్

గతసంచికలో డాక్టర్ శివప్రసాద్ గారి లేఖలో "1966 లో పాక్ ఏజంట్లుగా పని చేసిన హిందీ (సినిమా) నాయకులే 1977 లో జనతా ప్రవాహానికి ఎదురు తిరిగారు" అన్నారు. ఎవరండీ ఆ నాయకులు?

దిలీప్‌కుమార్ వగైరాలన్నది అర్థం కావడానికి యింత టైమ్ పట్టిందా మీకు? అప్పట్లో దిలీప్ కుమార్ గురించి ఎన్ని పుకార్లు! ఎన్ని వదంతులు!

నిప్పురవ్వలులో కొరపాటి పట్టాభి రామయ్య గురించి వ్రాశారు. ఆ మహా వ్యక్తి యిప్పుడు బ్రతికేవున్నారు అన్నారు ఎక్కడున్నారో తెలుసా?

కొద్ది సంవత్సరాలక్రితం కాకినాడలో చూశాను. కొన్నేళ్ళ క్రితం అక్కడ నుంచి 'సారధి' అనే పత్రికను కూడా నడిపారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వుంటున్నట్టుగా ఒక వార్త!

మందలపు రోశయ్య–బండ్లవారిపాలెం

కొరపాటి పట్టాభిరామయ్య విప్లవ జీవితాన్ని గత కాగడాలో చదివాను. బ్రహ్మాండంగా తియ్యవచ్చు ఆ సినిమా. నా అభిమాన నటుడు కృష్ణ యీ చిత్రాన్ని నిర్మిస్తే బాగుంటుంది. ఇంతకన్న యదార్ధగాధలు ఎక్కడ దొరుకుతాయి? పైగా ఆ మహా వ్యక్తి యిప్పటికీ బ్రతికే వున్నాడన్నారు. థ్రిల్‌గా వుంటుంది. ఏమంటారు?

ఉంటుంది కరక్టే. కాని కృష్ణ తియ్యాలంటే తీస్తున్నానని ముందుగా రామారావుగారు ప్రకటించాలి. అప్పుడు గాని దార్లోపడదు కృష్ణబండి. శంఖున పోస్తేనే తీర్థం అవుతుంది. రామారావుగారు కాస్త లేస్తే చాలు కృష్ణ ఆరడుగులు ఎగురుతాడు ఆకాశంలోకి. ముందు అదేదో 'అది' ఆలోచించండి! అటు చేరి పుణ్యం కట్టుకోండి!!

ఇప్పుడొస్తున్న తారలు వచ్చిన కొద్దికాలానికే వాడి ఒడిలిపోతున్నారు. లేదా లావెక్కిపోతున్నారు. కారణం?

ఓవర్ వర్క్! అల్‌రెడీ దోమకాటుకు గురైన 'పళ్ళరసాలు' !!

పెద్దిరెడ్డి గణేష్‌బాబు—హైదరాబాద్

మోడరన్ డ్రస్సులు తప్ప చీర కట్టడం చేతకాని జీనత్ అమన్‌ని రాజ్‌కపూరూ, తెలుగు పదం పలకడం చేతగాని దీపను రామారావూ పెద్దపెద్ద పాత్రలకు వేసేసుకుంటున్నారు జయప్రదలాటి టేలంటున్న ఆర్టిస్టుల్ని ఒడిలి పెట్టి! ఏం చూసి? ఆ ఎత్తు లూ బరువులూ చూసేనా?

ఎత్తులూ బరువులే టేలంటీ రోజుల్లో. పల్లాలు మరింత 'ప్రమాద' కరంగా వున్నచోట మరింత టేలంటు రాల్తుంది. బాక్సాఫీసు సావిత్రుల్లోనూ వాణిశ్రీల్లోనూ జయప్రదల్లోనూ లేదిప్పుడు. గుప్పెడు జాకెట్టు గుడ్డను ఫటఫటా పగల గొట్టుకుని బైటపడే ప్రబలమైన కండల్లో మాత్రమే కులుకుతోంది. రామారావైనా రాజకపూర్ అయినా ఎదురీదలేరు కాలానికి. అనార్కలి ఎలాగూ తెలుగుది కాదు! దీపను వేస్తే ఏం పోతుందంట మీ చాదస్తం గాని!!

సువ్వారి వెంకునాయుడు–వెంకట్రాయుని గూడెం

నాదృష్టిలో రాష్ట్రపతి అభ్యర్థి జగ్‌జీవన్ రామ్. మీ దృష్టిలో?

మళ్ళీ వి. వి. గిరి. సోఫాలో కూర్చుంటే సోఫాకి పదింతల బరువు తూగాలి. అప్పుడే అందం మన దేశానికీ ఆ పదవికీకూడా! సిగ్గేసి చచ్చాను ఆరోజుల్లో !!

రోజారమణిలో ఏమీ లేదు. పూర్తిగా వాడిపోయింది. అని ఎంతచెప్పినా వినిపించుకోవడం లేదు నా స్నేహితుడు. ఆమెగారే కల్లోకి వస్తోందట రోజూ. మీ సలహా ఏమిటి?

మరీ కక్కుర్తిలో వున్నవాళ్ళకి సహజంగా కక్కుర్తి బుద్ధులే పుట్టుకొస్తూంటాయి! "శర్మగారూ! మీరు చెప్పినట్టు పనికట్టుకుని పెళ్ళాన్ని పుట్టింటికి పంపించాను. పైకం జేబునిండా కుక్కుకుని పద్మిని లాటి దానికోసం రెండు రోజులు ఎదురు చూశాను. కాని అదృష్టం కలిసి రాలేదు. మర్నాడు మా ఆవిడ వచ్చేస్తుంది. గత్యంతరంలేక సన్నంగా పొడుగ్గా ఒడిలివాడి పీలికలాఎదిగినఓల్డ్ లేడినిఒకదాన్ని, పిల్చేసుకొని గది పేశానారోజున, మీరు చెప్పినట్లు శుభ్రంగా సబ్బంతా రుద్ది స్నానంచేయించి సెంటురాసి మల్లె పువ్వులు కుక్కి" అని రాశాడో పాఠకుడు' ఈ రోజు ఫుడ్‌కి గతిలేనివాడు రేపైనా టాజ్‌హోటల్ కొనగలననుకోవాలి. అంతే తప్ప యీ రోజు రెండిడ్లీ తిని పడుకుందాం, రేపు ఓ టీకి డబ్బులు మిగుల్తాయి అనుకునే ఆత్మవిశ్వాసం లేనివాడికేం సలహా చెప్పగలం. కాంక్షలు తీరవనుకున్నప్పుడు కలలే మంచివి హాయిగా !!

ఎమర్జన్సీలో అండర్‌గ్రౌండ్ వ్యక్తుల్ని దాచారు. ఆశ్రయం యిచ్చారు. నిజానికి ఇది చట్టరీత్యా ఘోరమైన నేరం. కాంగ్రెసు అధికారంలోకి వచ్చుంటే....? భయం వెయ్యలేదూ మీకు?

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చుంటే ఒప్పుకుని వుండేవాణ్ణా యివన్నీ! నాకేమీ తెలియదని తూనా బొడ్డు చెప్పేసివుండేవాణ్ణి చెత్తరాజకీయాలకి!

ఎత్తులు పల్లాలు బరువులు భారాలు వెనకలు ముందులు ఎక్కడిదీ భాష? ఏ జర్నలిస్టూ వాడలేదే? మీకెలా పలుకుతోంది యీ సెక్సు సరస్వతి?

వాంఛ అన్నది పుష్కలంగా వున్నప్పుడు ఉద్రేకం వస్తుంది. ఉద్రేకం ఉప్పెనగా పొంగినప్పుడూ అంగాలు కళ్ళెదురుగా నిలబడి ఎక్కడెక్కడో గిలకొట్టి పారేస్తున్నప్పుడూ పొగలూ సెగలూ రేగే ఉఛ్వాస నిస్వాసాల్లాగే విరుచుకు పడుతుంది భాష కూడా!!

మీరే ప్రధాన మంత్రి అయితే మీరు చేసే మొట్టమొదటి మంచి పని ఏమిటి?

కాన్‌స్టిట్యూషన్‌లో ప్రొహిబిషన్ అన్న చట్టాన్ని చింపి తగల బెట్టించేస్తాను. వ్యభిచారానికి లైసెన్సులు ఏర్పాటు చేయించేస్తాను. యుగ యుగాలనుంచీ ఎవరూ ఏనాడూ నిర్బంధించలేని సృష్టి సహజమైన యదార్ధాలివి !!

ఆశ్చర్యం! దీపకు పదిహేను ఏళ్ళట! నేను నమ్మను! మరి మీరు?

పదిహేను కాకపోతే పాతిక అనుకోండి. పాతిక కాకపోతే నలభై అనుకోండి. ఎంతైతే ఏమిటి— వచ్చేసింది గనుకనా! మీకెంత వయస్సు అంటే యిష్టమో అంతే వూహించుకోవాలి ఆడదాన్లో! వూహలూ చర్చలూ రసాభాసకు కారణాలు! నిర్వీర్యతకు నిదర్శనాలు!!

ఎస్. వి. రావు—కడలి

పడుచుపిల్లకంటె వయసుమళ్ళినదే సుఖం నా దృష్టిలో. ఏమంటారు?

ఏదో ఒకటికానివ్వండి "అసలు" దంటూ ఎవతో ఒకతె వుండేదిస్తే! అది ముఖ్యం!

Printed by M. Mallikarjuna Rao at Bhanodaya Printers, No. 18, 1st Cross Street, C.I.T. Nagar, Madras-35.
Editor: K. Kameswara Sarma, Phone: 442036. Publisher: DOCTOR Phone: 441316.

KAGADA 16 15-6-77 R. N. No. 8223/57 REGD. No. M. 7567. Rs. 1

కాగడా

ఔటడోర్ వార్తలు: తారల లూజ్ కేరక్టర్లు
హిట్ అయిన చెత్త చిత్రం: నిర్మాత సమర్థన
మన దరిద్రం నెంచలీ: ప్రముఖుల పొగడ్తలు
నిప్పురవ్వలు: ఎడిటోరియల్: అవీయివీ



మద్రాసు డాసర సజ్జ కుకు హావం